RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 22 సంచిక : 142 శుక్రవారం, నవంబర్ 13, 2026 , పేజీలు - 12 వెల : 2/-

ఏపీకి పెట్టుబడుల వరద

తొలిరోజే రూ.1.57 లక్షల కోట్ల ఒప్పందాలు



అమరావతి, నవంబర్ 12: ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులు తరలివస్తున్నాయి. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న సీఐఐ 31వ భాగస్వామ్య సదస్సు తొలిరోజే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వచ్చాయి. మంత్రి నారా లోకేశ్ సమక్షంలో పారిశ్రామికవేత్తలు ఏపీ ప్రభుత్వంతో భారీగా అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. మొత్తం రూ.1,57,607 కోట్ల విలువైన 35 ఒప్పందాలు జరగ్గా.. వీటి ద్వారా రాష్ట్రంలో 52,956 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. 30 ఎంఓయూలు, 5 జీఓల ద్వారా ఈ పెట్టుబడులు రానున్నాయి. దీంతో రాష్ట్ర పారిశ్రామిక రంగంలో కొత్త అవకాశాలకు మార్గం ఏర్పడనుంది.

మెగా ఇంజనీరింగ్, క్లీన్ మ్యాక్స్ భారీ పెట్టుబడులు..

ఈ సదస్సులో రెన్యువబుల్ ఎనర్జీ, మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్, హెల్త్‌కేర్, పర్యాటక రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ఆసక్తి చూపించాయి. మెగా ఇంజనీరింగ్ సంస్థ మూడు ఎంఓయూల ద్వారా ఏకంగా రూ.39,400 కోట్ల పెట్టుబడులకు

మిగతా 2లో...

కొహెడ పండ్ల మార్కెట్ నిర్మాణ పనులను
వేగవంతం చేయాలి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి :

కొహెడలో నిర్మిస్తున్న సమీకృత పండ్ల మార్కెట్ (కోహెడ ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్) నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

వచ్చే ఏడాది మార్చి నాటికి మొదటి దశ నిర్మాణ పనులను పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని, మిగిలిన పనులన్నింటినీ పూర్తి చేసి 2028 జూన్ 2 నాటికి పూర్తి స్థాయి పండ్ల మార్కెట్‌ను రైతులకు అంకితం చేసేలా కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు.

సచివాలయంలో గురువారం కొహెడ సమీకృత పండ్ల మార్కెట్ నిర్మాణ పనుల పురోగతిపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు చేపట్టిన పనులు, నిర్మాణ పురోగతి, పనుల వేగం, నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టును పూర్తి

మిగతా 2లో...

- వచ్చే ఏడాది మార్చి నాటికి మొదటి దశ పనులు పూర్తి చేయాలి
- 2028 జూన్ 2 నాటికి పూర్తి స్థాయి మార్కెట్‌ను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలి
- పనుల్లో జాప్యం జరిగితే నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకునేలా నిబంధనలు సవరించాలి
- నిర్మాణ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిగా రాహుల్ రాజ్ నియామకం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

22-ఎ దరఖాస్తులను
యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి

- ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండటానికి వీల్లేదు
- జిల్లా కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్:

ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న 22-ఎ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఈ దిశగా ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వేగవంతంగా, క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేసి దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

22-ఎ సమస్యల పరిష్కారానికి ఇటీవల కాలంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అమలు పరిష్కారంలో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లతో మంత్రి గారు సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి

మిగతా 2లో...

బిఆర్ఎస్ చేసిన అప్పులు, ఎల్‌నినో వల్ల తిప్పలు ఉన్నా
ఇందిరమ్మ ఇళ్లు ఆగవు

- వచ్చే దీపావళి నాటికి క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం పూర్తి
- ఇందిరమ్మ ఇళ్లు పొందిన ఆడబిడ్డల కళ్లల్లో ఆనందబాష్పాలే మాకు ఆశీస్సులు
- రాజేంద్రనగర్, మహేశ్వరం నియోజకవర్గాల లబ్ధిదారులకు ప్లాట్ల కేటాయింపు షురూ
- మైలార్‌దేవుపల్లిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్:

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఓ నిరంతర ప్రక్రియగా సాగుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు మా నెత్తిన పెట్టి పోయినా, ఎల్ నినో వంటి ప్రకృతి విపత్తులు వచ్చినా ఈ పథకం ఆగదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారునిరుపేదల ఆత్మగౌరవమే ఆలంబనగా క్యూర్ పరిధిలోని కోట్లాది రూపాయిల విలువచేసే ప్రాంతాల్లో శంకుస్థాపనలు పూర్తిచేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను వచ్చే దీపావళికల్లా పూర్తి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో లబ్ధిదారులు ఆ ఇళ్లలో దీపావళి జరుపుకోవాల న్నలక్ష్యంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారుగురువారం నాడు రాజేంద్రనగర్, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని లబ్ధిదారుల కోసం మైలార్ దేవుపల్లిలో నిర్మించనున్న ఇందిరమ్మ

మిగతా 2లో...

తెలంగాణ రైతులకు తెలుగులోనే
ఏఐ వ్యవసాయ సలహాలు



హైదరాబాద్, నవంబర్12:

రాష్ట్రంలోని రైతులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇక తెలుగులోనే ఏఐ ఆధారిత వ్యవసాయ సలహాలను వారికి ఇవ్వనుంది. అందుకోసం తెలంగాణలో భారత్ విస్తార్ సేవల అమలుకు వ్యవసాయ శాఖ, ఎన్ఐఎస్‌జీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. దీంతో రైతు ముంగిటకే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తీసుకెళ్తామని అన్నారు. ఏఐతో ముందుగానే పంట సమస్యల గుర్తింపు.. తద్వారా నష్టాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సాంకేతికతతో వ్యవసాయ రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులకు ఆరు కీలక వ్యవసాయ సేవలు.. ఒకే డిజిటల్ వేదికపైకి వస్తాయని వివరించారు.గురువారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సాగు వ్యయం తగ్గించి.. దిగుబడులు, రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతుల ప్రశ్నలకు ఏఐ వాయిస్ అసిస్టెంట్ 'భారతి' ద్వారా సమాధానాలు ఇస్తుందని తెలిపారు. పంటల సాగు, వాతావరణం, చీడ పీడలు, నేల ఆరోగ్యంపై శాస్త్రీయ

మిగతా 2లో...

హైదరాబాద్ వేదికగా మార్స్ జీసీసీ విస్తరణ..
జెన్‌పాక్ట్‌తో కీలక భాగస్వామ్యం

- హైదరాబాద్‌లో మార్స్ జీసీసీ కేంద్రం ప్రారంభం
- మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- జెన్‌పాక్ట్ భాగస్వామ్యంతో సరికొత్త కేంద్రం ఏర్పాటు



హైదరాబాద్ :

హైదరాబాద్ నగరం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) ప్రధాన కేంద్రంగా ఎదుగుతున్న క్రమంలో మరో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఇక్కడ తన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ప్రఖ్యాత సంస్థ 'మార్స్' (మిఠాయి), ఐటీ సేవల సంస్థ 'జెన్‌పాక్ట్') భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన సరికొత్త గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను గురువారం తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అధికారికంగా ప్రారంభించారు.ఈ సరికొత్త కేంద్రం ప్రస్తుతం 60,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యకలాపాలు మొదలుపెట్టింది. ప్రారంభ దశలో భాగంగా 400 నుంచి 525 మంది జెన్‌పాక్ట్ ఉద్యోగులతో

మిగతా 2లో...

ఏపీ లిక్కర్ కేసులో కీలక మలుపు.. ఇద్దరి బెయిల్ రద్దుకు ఈడీ పిటిషన్



- ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం
- నిందితులు రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డి బెయిల్ రద్దుకు పిటిషన్

హైదరాబాద్: తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డిలకు మంజూరైన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది.ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న నిందితులు కేసు దర్యాప్తును ప్రభావితం చేసే అవకాశం ఉందని ఈడీ తన పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేసింది. ప్రధానంగా సాక్షులను ప్రలోభపెట్టడం లేదా బెదిరించడం ద్వారా

మిగతా 2లో...

సంపాదకీయం

ఆది నుంచే ఆశలు ఆవిరి!

● తెలంగాణ ప్రజల ఆకాంక్షలు.. పాలకుల హామీలు..
ఆచరణలో కనిపించని మార్పులు



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక దశాబ్దాల పోరాటం, వేలాది మంది త్యాగాలు, కోట్లాది ప్రజల ఆకాంక్షలు ఉన్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ జీవితాల్లో వెలుగులు నిండుతాయని, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, రైతుల కష్టాలు తీరుతాయని, విద్య, వైద్యం అందుబాటులోకి వస్తాయని ప్రజలు ఆశించారు. నీళ్లు, నిధులు, నియామకాలే ప్రధాన నినాదాలుగా సాగిన ఉద్యమం రాష్ట్ర ఆవిర్భావంతో ఒక కీలక మలుపు తిరిగింది. కానీ ప్రజలు కన్న కలలు, పాలకులు ఇచ్చిన హామీలు, క్షేత్రస్థాయిలో సాధించిన ఫలితాల మధ్య అంతరం ఇప్పటికీ చర్చనీయాంశంగానే ఉంది.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తొలి రోజుల్లో ప్రజల్లో ఎన్నో ఆశలు చిగురించాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఎదురైన వివక్షకు ముగింపు పలికి, తెలంగాణ వనరులు తెలంగాణ ప్రజల అభివృద్ధికే వినియోగిస్తారని ఆశించారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, సాగునీటి సమస్య పరిష్కారమవుతుందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావించారు. ముఖ్యంగా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న యువత తమ భవిష్యత్తుపై ఎన్నో కలలు కన్నారు. అయితే రాష్ట్రం ఏర్పడినంత మాత్రాన ప్రజల జీవితాల్లో తక్షణ మార్పు రాదనే వాస్తవం క్రమంగా స్పష్టమైంది.తెలంగాణ ఏర్పడిన తరువాత తొలి పదేళ్లు బీఆర్ఎస్ పాలన సాగింది. ఈ కాలంలో ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసింది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టులు వంటి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయి. విద్యుత్ సరఫరా, సాగునీటి విస్తరణలోనూ కొన్ని మార్పులు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ నగరం పెట్టుబడులు, ఐటీ రంగం, రియల్ ఎస్టేట్ అభివృద్ధితో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. అయినప్పటికీ ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వ విద్య, వైద్యం, గ్రామీణ ఉపాధి వంటి రంగాల్లో ప్రజల ఆశించిన స్థాయి మార్పు రాలేదనే విమర్శలు కొనసాగాయి.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అత్యంత కీలకంగా నిలిచిన అంశం నిరుద్యోగ సమస్య. తెలంగాణ వస్తే లక్షలాది ఉద్యోగాలు వస్తాయని యువత ఆశించింది. ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ కోసం నిరీక్షించింది. కానీ ఉద్యోగ నియామకాల ప్రక్రియలో జాప్యం, పరీక్షల నిర్వహణలో సమస్యలు, ప్రశ్నపత్రాల లీకేజీ ఆరోపణలు యువతను తీవ్ర నిరాశకు గురిచేశాయి. ఎన్నో సంవత్సరాలు చదువులకు, పోటీ పరీక్షల తయారీకి అంకితం చేసిన అభ్యర్థులు వయోపరిమితి దాటిపోతుందనే ఆందోళనకు గురయ్యారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన యువతలోనే అసంతృప్తి పెరగడం పాలకులకు ఒక హెచ్చరికగా మారింది.రైతాంగం పరిస్థితి కూడా పరిశీలించాల్సిన అంశమే. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు రైతులకు కొంత భరోసా కల్పించినప్పటికీ వ్యవసాయ రంగంలోని మూల సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదు. పంటలకు గిట్టుబాటు ధర, పెట్టుబడి వ్యయం, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల లభ్యత, సాగునీటి నిర్వహణ, పంటల కొనుగోలు వంటి సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చిన్న, సన్నకారు రైతులు అప్పుల ఊబి నుంచి బయటపడలేకపోతున్నారు. వ్యవసాయం లాభసాటిగా మారకపోవడంతో అనేక కుటుంబాలు ప్రత్యామ్నాయ ఉపాధి కోసం పట్టణాలకు వలస వెళ్తున్నాయి.రాష్ట్ర సంపద పెరుగుతున్న కొద్దీ ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడాలి. కానీ అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా అందుతున్నాయా అనే ప్రశ్నకు పాలకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి నిర్మాణాలు, భారీ పెట్టుబడులు, రహదారులు, ఐటీ సంస్థలు కనిపిస్తున్నప్పటికీ మారుమూల గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రుల కోసం ప్రజలు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉంది. నగర అభివృద్ధి ఎంత ముఖ్యమో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కూడా అంతే ముఖ్యం.ప్రభుత్వ విద్యారంగం పరిస్థితి ప్రత్యేకంగా ఆందోళన కలిగిస్తోంది. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల నియామకాలు, తరగతి గదులు, ప్రయోగశాలలు, మరుగుదొడ్లు వంటి అంశాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యార్థులకు పౌష్టికాహారం, నాణ్యమైన బోధన అందుబాటులో ఉండాలి. ప్రభుత్వ విద్య బలహీనపడితే పేద కుటుంబాలపై ప్రైవేటు విద్యా సంస్థల ఆర్థిక భారం మరింత పెరుగుతుంది.వైద్యరంగంలోనూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్పులు రావాలి. ప్రతి జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సులు, సాంకేతిక సిబ్బంది కొరత లేకుండా చూడాలి. గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి రావాలి. పేద ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకే ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులపాలవుతున్న పరిస్థితి మారాలి. ఆరోగ్యం అనేది ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే అంశం కాదు. ప్రతి పౌరుడికి అందాల్సిన ప్రాథమిక హక్కు.ఇక తెలంగాణలో అధికార మార్పిడి కూడా ప్రజల ఆశలకు కొత్త ఊపిరి పోసింది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రజల ముందుకు వచ్చింది. బీఆర్ఎస్ పాలనపై ఉన్న అసంతృప్తి, మార్పు కావాలనే ఆకాంక్ష కాంగ్రెస్ విజయానికి దోహదపడ్డాయి. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వంటి పథకాలను అమలు చేసే ప్రయత్నం చేసింది. అయితే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు చేయడం ప్రభుత్వానికి ఆర్థికంగా, పరిపాలనాపరంగా పెద్ద సవాలుగా మారింది.ప్రజలకు హామీలు ఇవ్వడం ఒక ఎత్తయితే వాటిని ఆచరణలోకి తీసుకురావడం మరో ఎత్తు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల భారం, ఆదాయ వనరులు, సంక్షేమ పథకాల వ్యయం వంటి అంశాలను సమన్వయం చేసుకుంటూ పాలన సాగించాల్సి ఉంటుంది. అదే సమయంలో ఆర్థిక ఇబ్బందులను కారణంగా చూపి ప్రజలకు ఇచ్చిన హామీలను నిర్లక్ష్యం చేయకూడదు. అభివృద్ధి, సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత.ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమయంలో ప్రజలు తమ ఆశలు, ఆకాంక్షలను ఓటు రూపంలో వ్యక్తం చేస్తారు. అధికారంలోకి వచ్చిన పార్టీ ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి. గత ప్రభుత్వం చేసిన తప్పులను విమర్శించడం మాత్రమే కొత్త ప్రభుత్వానికి సరిపోదు. గతంలో ఎందుకు సమస్యలు పరిష్కారం కాలేదో గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించాలి. గత పాలనలో జరిగిన మంచి పనులను కొనసాగిస్తూ, లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలి. రాజకీయ కక్షలు, విమర్శలు, ప్రతివిమర్శల కంటే ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఉండాలి.

(మొదటి పేజీ తరువాయి)

కొహెడ పండ్ల మార్కెట్

చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.
కొహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అవసరమైన మౌలిక సదుపాయాలతో కూడిన సమీకృత పండ్ల మార్కెట్‌ను నిర్మించి రాష్ట్ర రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతులు పండించిన పండ్లను నాణ్యత కోల్పోకుండా నిల్వ చేసుకోవడానికి, విక్రయించడానికి, దేశీయంగా మరియు అంతర్జాతీయ మార్కెట్లకు తరలించడానికి అనువైన అన్ని సదుపాయాలు ఈ మార్కెట్‌లో అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యానికి తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.నిర్మాణ సంస్థ నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని మంత్రి ఆదేశించారు. పనుల్లో జాప్యం జరిగితే సంబంధిత నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకునేలా ఒప్పంద నిబంధనల్లో అవసరమైన మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా, నిర్ణయించిన కాలపరిమితిలో ప్రాజెక్టును పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.కొహెడ పండ్ల మార్కెట్ నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రిగారి సూచన మేరకు ప్రత్యేక అధికారిగా రాహుల్ రాజ్‌ను నియమిస్తూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఆధునిక మార్కెటింగ్ సదుపాయాలను అందించడంలో కొహెడ సమీకృత పండ్ల మార్కెట్ కీలక మైలురాయిగా నిలవాలని, ఇందుకోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన గడువుల్లో నిర్మాణాన్ని పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు

ఏపీకి పెట్టుబడుల వరద

ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ పెట్టుబడులతో 12,940 ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. రష్మీ మెటలర్జికల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.18,500 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. క్లీన్ మ్యాక్స్ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.41 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. యునైటెడ్ టెలికం లిమిటెడ్ సైతం రూ.9,053 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. తొలిరోజే ఈ స్థాయిలో పెట్టుబడుల ఒప్పందాలు కుదరడంతో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలపై ఆసక్తి నెలకొంది. రానున్న రోజుల్లో మరిన్ని సంస్థలు పెట్టుబడులకు ముందుకొస్తాయని సదస్సు వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.
ఇన్వెస్టర్లు కుదుర్చుకున్న ఎంఓయలు, జీఓ ఎక్స్చేంజిల వివరాలు..
1. రష్మీ మెటలర్జికల్ -- రూ.18,500 కోట్లు పెట్టుబడి -- 10,000 ఉద్యోగాలు
2. రెన్యూ ఫోటోవోల్టాయిక్స్ -- రూ.8,500 కోట్లు పెట్టుబడి -- 800 ఉద్యోగాలు
3. రెన్యూ ప్రైవేట్ లిమిటెడ్ -- 42 కోట్లు పెట్టుబడి -- 1,500 ఉద్యోగాలు
4. మాగ్నెటెక్ -- 3,000 కోట్లు పెట్టుబడి - 1,000 ఉద్యోగాలు
5. సెలాక్స్ గ్రీన్‌మెట్ -- 1,800 కోట్లు పెట్టుబడి -- 1,000 ఉద్యోగాలు
6. వెల్సపన్ గ్రూప్ -- 2,500 కోట్లు పెట్టుబడి -- 3,500 ఉద్యోగాలు
7. ఎవర్‌వోల్ట్ సోలార్ టెక్నాలజీ -- 2,350 కోట్లు పెట్టుబడి -- 1,200 ఉద్యోగాలు
8. మేఘా ఇంజినీరింగ్ ఉ ఇన్ఫ్రా -- 2,300 కోట్లు పెట్టుబడి -- 1,500 ఉద్యోగాలు
9. -ఎక్విప్‌మెంట్ స్కిడ్స్ -- 1,100 కోట్లు పెట్టుబడి -- 2,500 ఉద్యోగాలు
10. మేఘా ఇంజినీరింగ్ ఉ ఇన్ఫ్రా -- 36,000 కోట్లు పెట్టుబడి - 8940 ఉద్యోగాలు
11. హీరో మోటర్ కార్ప్ -- 1,457 కోట్లు పెట్టుబడి -- 1,000 ఉద్యోగాలు
12. పిఫైజర్ హెల్త్ కేర్ -- రూ.983 కోట్లు పెట్టుబడి -- 150 ఉద్యోగాలు
13. బ్లూజెట్ హెల్త్ కేర్ -- 500 కోట్లు పెట్టుబడి -- 1,000 ఉద్యోగాలు
14. ట్రైఫోస్ పవర్ -- రూ.500 కోట్లు పెట్టుబడి -- 200 ఉద్యోగాలు
15. రఘు వంశీ ఎయిరోస్పేస్ గ్రూప్ -- 300 కోట్లు పెట్టుబడి -- 300 ఉద్యోగాలు
16. రఘు వంశీ ఎయిరోస్పేస్ గ్రూప్ -- 250 కోట్లు పెట్టుబడి -- 300 ఉద్యోగాలు
17. సిటోటో డిజిటల్ పర్సనాలిటీ -- 250 కోట్లు పెట్టుబడి - 230 ఉద్యోగాలు
18. ప్రీమియర్ ఎనర్జీస్ -- 100 కోట్లు పెట్టుబడి - 75 ఉద్యోగాలు
19. డెల్టాక్స్ -- 42 కోట్లు పెట్టుబడి - 110 ఉద్యోగాలు

22-ఎ దరఖాస్తులను

మాట్లాడుతూ, 22-ఎ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర శాసనసభలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా జీవో 118, జీవో 76లకు సంబంధించి మెమోలు, 22-ఎ జాబితాలో ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతులు, యూఎల్‌సీ దరఖాస్తుల పరిష్కారం, నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమస్యల పరిష్కారం, జీవో 59 అమలు తదితర అంశాలకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ అంశాలకు సంబంధించి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండటానికి వీల్లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని పేర్కొన్నారు. ప్రతి వారం జిల్లా స్థాయిలో కలెక్టర్, జిల్లా రిజిస్ట్రార్, ఇతర సంబంధిత అధికారులు సమావేశమై 22-ఎ సమస్యల పరిష్కారంపై సమీక్షించుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో పరిష్కరించడానికి వీలుకాని అంశాలను రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్‌కుమార్ నాయకత్వంలోని ఉన్నతస్థాయి కమిటీకి సిఫార్సు చేయాలని సూచించారు.



ప్రభుత్వం తీసుకుంటున్న విధానపరమైన నిర్ణయాలు, జారీ చేస్తున్న జీవోలు, మెమోలు కేవలం ప్రభుత్వ ఉత్తర్వులకే పరిమితం కాకూడదని, వాటి అసలు ఉద్దేశం క్షేత్రస్థాయిలో అమలైనప్పుడే ప్రజలకు నిజమైన మేలు జరుగుతుందని మంత్రి అన్నారు. ముఖ్యంగా కలెక్టర్లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటి ప్రకారం అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. యూఎల్ సికి సంబంధించి వివిధ కోర్టులు వెలువరించిన తుది తీర్పులు, ప్రభుత్వం తరపున స్పెషల్ లీవ్ పిటిషన్లు (ఎస్-ఎల్‌పీలు) దాఖలు చేసే అంశాలు, ఎస్ఎల్‌పీలు దాఖలు చేయడానికి అవకాశం లేని ఇతర అంశాలన్నింటిపై వారం రోజుల్లోగా ఉన్నతస్థాయి కమిటీ సమగ్ర నివేదిక అందించాలని మంత్రి సూచించారు. ఈ నివేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి రెగ్యులరైజేషన్‌పై తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.
22-ఎ జాబితాలో ఉన్న ప్రతి భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలు, సంబంధిత ఆధారాలను సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను నిర్ధారించిన తర్వాతే తగిన నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిజమైన యజమానులు తమ భూములపై హక్కులు పొందేందుకు అనవసరమైన జాప్యం జరగకుండా, కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులకు న్యాయం చేసే క్రమంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని మంత్రి స్పష్టం చేశారు.

తెలంగాణ రైతులకు తెలుగులోనే

సూచనలు కూడా ఇస్తుందని వివరించారు. ఎరువుల వినియోగం, మార్కెట్ ధరలు, ప్రభుత్వ పథకాల వివరాలు కూడా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.155261 హెల్ప్ లైన్ ద్వారా వాయిస్ బాట్ సేవలు ఇప్పటికే అందుబాటులో వచ్చాయని మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు గుర్తు చేశారు. 15 నుంచి 21 రోజుల్లో తెలుగు వెబ్ పోర్టల్, మొబైల్ యాప్ అందు బాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు. 45 నుంచి 60 రోజుల్లో వాట్సాప్ చాట్ బాట్ సేవలు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు.సాధారణ ఫోన్ వినియోగించే రైతులకు కూడా వాయిస్ కాల్ ద్వారా సేవలు అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.

హైదరాబాద్ వేదికగా మార్స్ జీసీసీ విస్తరణ..

కార్యకలాపాలు సాగనున్నాయి. భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని మరింత విస్తరించేందుకు సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. రాబోయే కాలంలో మరో 70,000 చదరపు అడుగుల స్థలాన్ని జోడించి, ఉద్యోగుల సంఖ్యను దాదాపు 1,000 మంది మార్స్ అసోసియేట్స్ స్థాయికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కేంద్రం ప్రధానంగా అత్యాధునిక సాంకేతిక సేవలపై దృష్టి సారించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), సాఫ్ట్‌వేర్ అండ్ క్లౌడ్ ఇంజనీరింగ్, ఆటోమేషన్, డేటా అండ్ అనలిటిక్స్ వంటి కీలక టెక్నాలజీ విభాగాల్లో హైదరాబాద్ కేంద్రం నుంచి గ్లోబల్ సేవలు అందనున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిష్కారాలను అందించడంలో ఈ విభాగం కీలక పాత్ర పోషించనుంది.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. స్నికర్స్, ఎం అండ్ ఎమ్స్, పెడిగ్రీ, రాయల్ కెనైన్ వంటి ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్ల ద్వారా మార్స్ సంస్థ ప్రజలకు సుపరిచితమని పేర్కొన్నారు. అంతటి గుర్తింపు ఉన్న సంస్థ తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు కోసం హైదరాబాద్ నగరాన్ని ఎంచుకోవడం హర్షణీయమని తెలిపారు. తెలంగాణలో ఉన్న అనుకూల పారిశ్రామిక వాతావరణం, ప్రతిభావంతులైన మానవ వనరులు ఐటీ రంగ విస్తరణకు చక్కటి అవకాశాలను కల్పిస్తున్నాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మార్స్ మరియు జెన్‌పాక్ట్ బృందాలకు ఆయన అభినందనలు తెలియజేశారు.

ఏపీ లిక్కర్ కేసులో కీలక

విచారణకు ఆటంకం కలిగించే ప్రమాదం ఉందని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. నిందితులు బయట ఉండటం దర్యాప్తు సజావుగా సాగడానికి ఆటంకంగా మారుతుందని ఈడీ పేర్కొంది.ఏపీ లిక్కర్ కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ ఇప్పటికే లోతైన విచారణ జరుపుతోంది. ఈ క్రమంలో నిందితుల బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈడీ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది.

బిఆర్ఎస్ చేసిన అప్పులు

టవర్స్ నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు , స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో మంత్రి మాట్లాడుతూ పేదవాడి జీవితాశయమైన సొంత ఇంటిని ప్రభుత్వం ఇస్తుందని మరో మూడు విడతలు ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలోని 23 నియోజకవర్గాలలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా, కులమతాలు, పార్టీల బేధాలు లేకుండా కేటాయింపు జరుగుతోందని





అన్నారు. ప్రస్తుతం ఇళ్లు పొందిన లబ్దిదారులు కంట ఆనందబాష్పాలు చూస్తుంటే ఈ ప్రభుత్వానికి, తమకు ఇంతకంటే ఇంకేం కావాలనిపిస్తుందని, వారి స్పందన చూస్తే తమకు కూడా కళ్లు చెమరుస్తున్నాయని అన్నారు. వారి ఆనందభాష్పాలే తమకు ఆశీస్సులని అన్నారు. గత పాలకులు పేదల ఇళ్ల నిర్మాణం విషయంలో సొల్లుపురాణం చెప్పారని, ఇప్పుడు కూడా ఇళ్ల నిర్మాణం, ఫోర్త్ సిటీ (ఫ్యూచర్ సిటీ) విషయంలో అవాకులు చవాకులు చెబుతున్నారని ఆరోపించారు. ఏది ఏమైనా ప్రజాప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు ప్రధాన హామీలను నెరవేరుస్తుందన్నారు. ఈనెల 19 నుంచి నాణ్యమైన చిలకాకుపచ్చ రంగు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారుకార్యక్రమంలో భాగంగా ఇక్కడ నిర్మించే ఇందిరమ్మ టవర్స్ లబ్దిదారుల ఎంపిక కోసం లక్కీడ్రా నిర్వహించారు. తొలుత కవిత రాథోడ్ అనే మహిళకు సి బ్లాక్‌లో 603 ఫ్లాట్ మంజూరు కాగా మంత్రులు పొంగులేటి , శ్రీధర్‌బాబు కలిసి ఆమెకు సర్టిఫికేట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి, గృహనిర్మాణశాఖ ఎండీ వి.పి. గౌతమ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, మాజీ మేయర్ పారిజాతం ఇతర అధికారులు పాల్గొన్నారు.

పందెన్ వాగు పరిరక్షణ సమితి డిమాండ్

గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 12 అక్టోబర్ 2026: పందెన్ వాగు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం గావించిన నిజ నిర్ధారణ కమిటీ పరిశీలనలో స్టార్మ్ వాటర్ డ్రైన్ల (వర్షపు నీరు) పేరుతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నట్లు అనుమానాలు వ్యక్త మయ్యాయి. గతంలో మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా హ్యూడా కాలనీ నుంచి ఎంప్లాయీస్ కాలనీ వరకు, ఆర్మా టీం 4 బిల్డర్ – లక్ష్మీనగర్ కాలనీ నుంచి అంజలి గార్డెన్స్ మీదుగా ఎల్ ఐ సి కాలనీ రోడ్డు వరకు మరియు అలకాపూర్ టౌన్‌షిప్, రోడ్ నంబర్ 30, గోల్డెన్ టెంపుల్ పరిసర ప్రాంతాల్లో స్టార్మ్ వాటర్ డ్రైన్లుగా చూపిస్తూ మురుగునీటి పారుదల పనులను కొనసాగించడంలో మున్సిపల్ ఇంజినీర్లు సఫళీ కృతులయినారు, అందుకు తోడు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనే పలు అనుమానాలు ప్రజలలో ఉన్నాయి. పర్యావరణ పరమైన అంశాలపై ప్రజల నుంచి వచ్చే ప్రశ్నలు, ఒత్తిళ్లను తప్పించు కోవడానికే ఇలా చేస్తున్నారనే



Group photo at Nagulamma Temple



Group photo at Anjali Garden

ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి కావున పై విషయం పనుల టెండరింగ్, సాంకేతిక నిబంధనలు, అంచనాలు, పనుల అమలుపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాము. వర్షపు నీటి కాలువలు వర్షపు నీటిని తరలించడానికే తప్ప, మురుగునీటి పారుదల వ్యవస్థల నిర్మాణానికి ముసుగుగా మారకూడదు. పర్యావరణ పరిరక్షణ, పారదర్శకత, ప్రజలకు జవాబుదారీతనం విషయంలో రాజీ పడకూడదు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, హైదరాబాద్ మెట్రోపాలిటిన్ డెవలప్ మెంట్ అథారిటీ పాత్ర, పర్యవేక్షణలో జరిగిన నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘనలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి మరియు నిబం ధనలకు విరుద్ధంగా జరుగుతున్న పనులను విచారణ పూర్తయ్యే వరకు నిలిపివేయాలి. ప్రజలను తప్పుదోవ పట్టించిన వారిపై బాధ్యతను నిర్ధారించి చట్టరిత్యా తగిన చర్యలు తీసుకోవాలి.

పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి



- ఆరుగురు అరెస్ట్..
- రూ.35,226 నగదు స్వాధీనం

జహీరాబాద్, నవంబర్ 12 ప్రజాబలం ప్రతినిధి: న్యాల్కల్ మండలం గంగ్వార్ గ్రామ శివారులోని ఉత్సవ్ ధాబా వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్న స్థావరంపై హద్నూర్ పోలీసులు మెరుపు దాడి నిర్వహిం చారు. ఈ ఘటనలో ఆరుగురిని పట్టుకుని వారి నుంచి రూ.35,226 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 11న రాత్రి ఒంటి గంట సమయంలో కొందరు వ్యక్తులు డబ్బులు పణంగా పెట్టి మూడు ముక్కల పేకాట ఆడు తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో హద్నూర్ ఎస్సై దోమ సుజిత్ సిబ్బందితో కలిసి దాడి చేశారు. పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయ త్నించిన ఆరు గురిని వెంబడించి పట్టుకున్నారు. విచారణలో వారు మిర్జాపూర్ గ్రామానికి చెం దిన వారిగా గుర్తించి వారి వద్ద నుంచి రూ. 35,226 నగదును పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై దోమ సుజిత్ తెలిపారు. మండలంలో ఎవరైనా పేకాట, జూదం నిర్వహించినా లేదా ఆడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. పేకాట నిర్వహణపై సమా చారం తెలిసిన వారు పోలీసులకు తెలియ జేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివ రాలను గోప్యంగా ఉంచుతా మని పేర్కొన్నారు.

వి.బి.జి.రామ్ జి పనుల్లో వేగం పెంచాలి

- నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి
- నిర్ణీత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 12 కలెక్టరేట్ : గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ లోని మినీ సమావేశం హాల్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావుతో కలిసి జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలతో వి.బి.జి. రామ్ జి పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఉపాధి హామీ పనుల పురోగతి, ఇంకుడు గుంతలు, బోరుబావుల రీఛార్జ్ పాయింట్లు, ఊట చెరువులు, పంట కుంటల నిర్మాణం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే పనులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇంకుడు గుంతలు, బోరుబావుల రీఛార్జ్ నిర్మాణాలు, ఊట చెరువులు, పంట కుంటల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని, ప్రతి ఎంపీడీఓ తమ పరిధిలోని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పనుల అమలులో జాప్యానికి తావులేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఉపాధి హామీ పనుల అమలులో అధికారులు ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో షీ బాక్స్‌ల ఏర్పాటు





- మహిళలు, విద్యార్థినులు నేరుగా పోలీస్‌స్టేషన్‌కు రాకుండానే ఫిర్యాదు చేసే అవకాశం

జహీరాబాద్, నవంబర్ 12 ప్రజాబలం ప్రతినిధి: మహిళలు, విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ హద్నూర్ పోలీసులు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో షీ బాక్స్‌లను ఏర్పాటు చేశారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు హద్నూర్ ఎస్సై దోమ సుజిత్ ఈ చర్యలు చేపట్టారు. మండలంలోని న్యాల్కల్, మిరాజాపూర్, హద్నూర్ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఈ బాక్స్‌లను ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు. మహిళలు, బాలికలు ఏవైనా సమస్యలు ఎదుర్కొన్నప్పుడు నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయలేని పరిస్థితుల్లో ఈ షీ బాక్స్‌ల ద్వారా తమ ఫిర్యాదు లను అందజేయవచ్చన్నారు. ప్రతి వారం ఒకరోజు పోలీసు సిబ్బంది ఆయా బాక్స్‌లను తెరిచి ఫిర్యాదులను స్వీకరిస్తారని, వాటిపై విచా రణ జరిపి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వివరించారు. మహిళలు, విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని ఎస్సై సుజిత్ కోరారు.

వాణిజ్య భవనాల ఆస్తి పన్ను పెంపుపై వ్యాపారులతో సమావేశం

- ప్రభుత్వ నిబంధనల మేరకు పన్ను తగ్గింపుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తాం
- జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 12కలెక్టరేట్: గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ములుగు మున్సిపాలిటీ పరిధిలోని వాణిజ్య భవనాల ఆస్తి పన్ను పెంపుపై మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు, వాణిజ్య భవనాల యజమానులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వాణిజ్య భవనాల ఆస్తి పన్నును యూనిట్‌కు 30 పైసలుగా నిర్ణయించడంతో గతంలో చెల్లించిన ఆస్తి పన్ను కంటే ప్రస్తుతం భారీగా పెరిగిందని పలువురు వ్యాపారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పన్ను పెంపు వల్ల తమపై అదనపు భారం పడుతోందని, పన్ను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు మున్సిపాలిటీ పరిధిలోని వాణిజ్య భవనాలకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కమిషనర్ నిబంధనలు, జీఓ నెం.230, తేదీ 11.12.2020 ప్రకారం క్యాపిటల్ వాల్యూ నిర్ణయించబడిందని, దానికి అనుగుణంగానే వాణిజ్య భవనాల ఆస్తి పన్ను నిర్ధారించడం జరుగుతుందని వివరించారు. నివాస భవనాల ఆస్తి పన్నులో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. అదేవిధంగా భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెరగడం వల్ల ఆయా ప్రాంతాలను బట్టి క్యాపిటల్ వాల్యూ కూడా అప్‌డేట్ అవుతుందని తెలిపారు.
వాణిజ్య భవనాల యజమానుల సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వారి అభ్యర్థన మేరకు ప్రభుత్వ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని ఆస్తి పన్ను తగ్గింపునకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహిన్, మున్సిపల్ కమిషనర్ సంపత్, మేనేజర్ రాజేందర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వాణిజ్య భవనాల యజమానులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- 69 మంది లబ్ధిదారులకు రూ.69.08 లక్షల విలువైన చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్..



సత్తుపల్లి , ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 12: కల్లూరు మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా మొత్తం 69 మంది లబ్ధిదారులకు రూ.69,08,004 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను



అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రైతులకు గిట్టుబాటు ధర, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు.పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం, రైతుల అభ్యున్నతికి తోడ్పడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, యువజన కాంగ్రెస్, విద్యార్థి కాంగ్రెస్ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గుడుంబా తయారి స్థావరాలపై పోలీసుల దాడులు



- 4000 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం
- 200 లీటర్ల గుడుంబా సీజ్

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 12ఏటూరు నాగారం :ఏటూరు నాగారం మండల కేంద్రంలోని దొడ్ల కొత్తూరు గ్రామంలో గుడుంబా తయారీ జరుగుతుందని సమాచారంతో ఆ ప్రాంతమంతా స్థానిక పోలీసులు మరియు సిఆర్పిఎఫ్ జవాన్లతో గ్రామమంతా గాలిస్తూ ఇంట్లో అడవులలో నిలువచేసిన గుడుంబా పానకాన్ని గుడుంబాను స్వాధీనం చేసుకున్నారుగుడుంబా పానకాన్ని నేల మట్టం చేశారు దీనితో ఆ గ్రామాల ప్రజలందరికీ గుడుంబా తయారీ దారులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తూ ఇంకా ఎవరైనా ఈ తయారీ చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్థానిక ఎస్సై మహేష్ కుమార్ గ్రామస్తులను హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో స్థానిక కానిస్టేబుల్స్ సీఆర్పీఎఫ్ జవాన్లు పాల్గొన్నారు

చిన్నగనాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



- గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో

కొల్చారం, నవంబర్ 12(ప్రజాబలం): ప్రతినిధి :కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ గ్రామంలో సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సింధు హాస్పిటల్ హైదరాబాద్ వారు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో శిబిరం ఏర్పాటు చేసినందుకు సింధు హాస్పిటల్ యజమాన్యాన్ని సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వార్షిక తనిఖీల్లో భాగంగా నార్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ రవీందర్ నలువాల



తని ఖీలో పస్రా సీఐ దయాకర్, నార్లాపూర్ ఎస్‌హెచ్ఓ ఎస్ఐ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 12తాడ్వాయి :బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలో వార్షిక తనిఖీల్లో భాగంగా ములుగు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (డీఎస్పీ) రవీందర్ నలువాల నార్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల వివరాలు, స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు.ఈ

అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత..

- చిన్నారులకు ఐరన్ సిరప్ పంపిణీ

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 12ఏటూరు నాగారం :బిఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాలను సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా 4వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆమె, చిన్నారులకు అందించే పౌష్టికాహారం, వైద్య సేవల తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా 4వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు రక్తహీనత నివారణ కోసం ఐరన్ సిరప్ ను సర్పంచ్ కాకులమర్రి శ్రీలత స్వయంగా పోశారు.



అనంతరం అంగన్వాడీ సిబ్బందితో మాట్లాడుతూ.. చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం మరియు మందులు అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందేలా చూడాలని ఆదేశించారు. పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, కాకులమర్రి అరుణమ్మ, ప్రమీల,వార్డు సభ్యులు,ఏంపెల్లి రాజు, వావిలాల ముత్తయ్య, దేపాక శ్రీరామ్, కొండాయి చిన్ని, కాళ్ల రామకృష్ణ, పెద్ద బోయిన బాలకృష్ణ, గండేపల్లి నాగరాజు, మాదరి మధు, బాస శరత్,రాంబాబు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, వార్డు సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పెంచిన ఇంటి పన్నులు వెంటనే తగ్గించండి

- స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నాగరాజు

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 12ములుగు :
ములుగు పురపాలక సంఘంలో పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని స్థానిక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పింగిలి నాగరాజు కోరారు. పన్నులు తగ్గించకపోతే రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు.పెంచిన పన్నులను కట్టలేక ఇల్లు కట్టుకోవాలన్నా, ఉన్న ఇంట్లో ఉండాలన్నా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఏజెన్సీ జిల్లా కేంద్రం అయిన ములుగు జిల్లా ఏర్పడినా వ్యాపార కేంద్రంగా భారీగా అభివృద్ధి చెందలేదని, మునిసిపాలిటీ అయింది కాబట్టి దుకాణాల పన్నులు పెంచుతాము అంటే ఇంటి ఓనర్లు మరియు వ్యాపారస్తులు అంత మేర భారాన్ని తిరిగి ప్రజలపై మోపి వస్తు ధరలు భారీగా పెరిగి ప్రజలు నష్టపోతారని దాని వల్ల ములుగు పట్టణ అభివృద్ధి కుంటుపడుతుందని స్పష్టం చేశారు.
గత మూడు సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కుంటి నడకన నడుస్తుండగా నిర్మాణ రంగం లో కూడా భారీగా పెరిగిన వ్యయం వల్ల కొత్త నిర్మాణాలు రావటం లేదని, ఈ సంవత్సరం ఎల్ నినో వలన వ్యవసాయ రంగం కూడా ఆశాజనకంగా లేకపోగా చిరు వ్యాపారులు ఇప్పటికే గిరాకి లేక దుకాణాలు నడపలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు.
నూర్యాపేట జిల్లాలో నేరేడుచర్ల పెద్ద గ్రామపంచాయతీ పురపాలక సంఘంగా మారినా అక్కడ ప్రజల అభిప్రాయం



మేరకు ఎటువంటి పన్నులు పెంచలేదని గుర్తు చేశారు. గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ ఏర్పడి ఇరవై సంవత్సరాలకు పైబడినా ములుగు పురపాలక సంఘంలో పెంచిన పన్నుల కంటే తక్కువగానే ఉన్నదని, ఇది గమనించదగ్గ విషయమని అన్నారు.ములుగులో ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి విన్నవించుకున్నా పెంచిన పన్నులను వెనక్కి తీసుకోమని పురపాలక అధికారి మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. ఏకపక్ష విధానంతో పన్నుల పెంపకం తీరును ప్రజాలందరం ముక్తకంఠంతో ఖండిస్తున్నామని తెలిపారు.వర్షాలు లేక పంటలు పండక, వ్యాపారాలు కుంటుపడి ప్రజలు ఇబ్బంది పడుతున్న ఈ సమయంలో అధికార గర్వంతో పన్నులు వసూలు చేస్తామనే ఆలోచన విడనాడాలని సూచించారు.

రేషన్ దుకాణాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- పలు దుకాణాల్లో తహసీల్దార్ దశరథ్ విస్తృత తనిఖీలు

జహీరాబాద్, నవంబర్ 12 ప్రజాబలం ప్రతినిధి: రేషన్ దుకాణాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ పి. దశరథ్ హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని పలు రేషన్ దుకాణాల్లో గురువారం ఆయన సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఉన్న బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నిల్వలను పరిశీలించారు. రికార్డుల్లో నమోదైన స్టాక్ వివరాలకు, దుకాణాల్లో ఉన్న సరుకుల నిల్వలకు మధ్య వ్యత్యాసాలు లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ప్రతి రేషన్ దుకాణంలో తప్పనిసరిగా స్టాక్ బోర్డును ఏర్పాటు చేయాలని, అందులో అందుబాటులో ఉన్న సరుకుల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే సరుకుల నిల్వలు, పంపిణీ వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ సరుకుల పంపిణీలో జాప్యం చేయడం, తూకంలో తక్కువ ఇవ్వడం, అక్రమంగా సరుకులను పక్కదారి పట్టించడం వంటి చర్యలకు పాల్పడితే



ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులు అర్హులైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని తహసీల్దార్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే రేషన్ డీలర్లపై శాఖాపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం!

- తల్లాడను కరువు మండలంగా ప్రకటించాలి.. పంట నష్టంపై సమగ్ర సర్వే చేపట్టాలి
- బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలి.. సింగరేణి అక్రమాలపై విచారణ జరపాలి
- బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్.

సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 12: అకాల తుఫాను, ఎల్‌నినో ప్రభావంతో ఖమ్మం జిల్లాలో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాలు రైతుల పాలిట శాపంగా మారాయని బీజేపీ జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గురువారం సత్తుపల్లి బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఖమ్మం జిల్లాలో వరి, మిర్చి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. వైరా నియోజకవర్గ పరిధిలోని తల్లాడ మండలం వల్లభి గ్రామపంచాయతీ పరిధిలోని తిప్పాపురం గ్రామంలో రైతుల విజ్ఞప్తి మేరకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించినట్లు వెల్లడించారు. ఒక్కో రైతు ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లాడ మండలంలో ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పంట నష్టం సర్వే చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. తల్లాడను కరువు మండలంగా ప్రకటించి, తక్షణమే సమగ్ర పంట నష్టం సర్వే నిర్వహించి బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

■ ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలి

ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు భరోసా కల్పించే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. రైతు భరోసా పథకం అమలులోనూ స్పష్టత లేదని విమర్శించారు. పంటల బీమాను వెంటనే అమలు చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, భూసార పరీక్ష కార్డులు, ఎరువుల రాయితీలు, కనీస మద్దతు ధర వంటి పథకాలు రైతులకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.

■ మెగా ఫుడ్ పార్క్‌పై శ్వేతపత్రం విడుదల చేయాలి

బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ భూముల కేటాయింపు, పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల వివరాలపై అనేక అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. భూముల కేటాయింపులో అనుసరించిన నిబంధనలు, నిధుల వినియోగం, పరిశ్రమల స్థాపనపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.2016లో కేంద్ర ప్రభుత్వం రూ.109.59 కోట్ల ప్రాజెక్టుకు ఆమోదం తెలిపిందని, అందులో రూ.28.49 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నిధుల వినియోగం, ప్రాజెక్టు నివేదిక, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. రూ.600 కోట్లకు పైగా పెట్టుబడులు, వేలాది ఉద్యోగాల కల్పన అంటూ చేసిన ప్రకటనలపై వాస్తవాలను వెల్లడిస్తూ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

■ సింగరేణి అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

సింగరేణి పరిధిలో బొగ్గు రవాణా, నియామకాలు, క్వార్టర్ల నిర్మాణం, బొగ్గు నాణ్యత, సైలో బంకర్ వ్యవహారాల్లో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. సింగరేణి ప్రభావిత గ్రామాల్లో కాలుష్యం, బ్లాస్టింగ్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కృష్ణారం ప్రాంత ప్రజలకు కాలుష్యం నుంచి విముక్తి కల్పించాలని, ప్రత్యామ్నాయ వసతి కల్పిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సింగరేణిలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై బీజేపీ తరఫున నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర నాయకత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఈ అంశాలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు రామచంద్రరావు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.

■ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ పోరాటం





రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలు, రైతు భరోసా, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, మహిళలకు ఇచ్చిన హామీలు, ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకత కొరవడిందని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లలో తేమ, రంగు మారడం, తాలు పేరుతో రైతులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. మిల్లర్ల వ్యవహారాలు, సీఎంఆర్ బియ్యం సేకరణలో అక్రమాలపై నిఘా విభాగంతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.రైతుల పంట నష్టానికి పరిహారం అందించడం, తల్లాడను కరువు మండలంగా ప్రకటించడం, బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయడం, సింగరేణి అక్రమాలపై విచారణ జరపడం వంటి ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.

ప్రజాబలం

4వ వన్డే కోసం కొత్త ఓపెనింగ్ జోడీ.. ఏకంగా 6 మార్పులతో సరికొత్తగా భారత జట్టు..!'



న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో టీమిండియా అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. ఇప్పటికే రెండు మ్యాచ్‌లలో విజయం సాధించి 2-0 ఆధిక్యంలో నిలిచింది. మూడో వన్డే వర్షం కారణంగా రద్దు కావడంతో, సిరీస్‌ను కైవసం చేసుకోవడానికి భారత్‌కు మిగిలిన రెండు మ్యాచ్‌లలో ఒక్కటి గెలిచినా సరిపోతుంది. ఈ నేపథ్యంలో, నవంబర్ 13న జరగనున్న నాలుగో వన్డే కోసం భారత జట్టులో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. టీమిండియా పగ్గాలను స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ చేపట్టనున్నాడు.కెప్టెన్సీ మార్పు, కీలక ఆటగాళ్ల నిష్క్రమణ..ఈ సిరీస్‌లోని తొలి మూడు వన్డేలకు జట్టును నడిపించిన రెగ్యులర్ కెప్టెన్ శుభమన్ గిల్ స్థానంలో శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించడం విశేషం. టీ20 జట్టుకు పూర్తి స్థాయి కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్ వన్డే ఫార్మాట్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించడం ఇదే తొలిసారి. ఇది అతని కెరీర్‌లో ఒక ముఖ్యమైన ఘట్టం. మరోవైపు, న్యూజిలాం డ్‌తో నవంబర్ 19 నుంచి ప్రారంభం కానున్న రెండు టెస్టుల సిరీస్ సన్నాహాల కోసం కెప్టెన్ శుభమన్ గిల్, వికెట్ కీపర్ కేఎల్ రాహుల్, పేసర్ అన్షుల్ కాంబోజ్ వన్డే జట్టును వీడి వెల్లింగ్టన్‌కు బయలుదేరారు. దీంతో ఈ ముగ్గురు కీలక ఆటగాళ్లు చివరి రెండు వన్డేలు ఆడడం లేదు.ముంబై ఇండియన్స్ నుంచి నలుగురు ఔట్.. లిస్టులో ఎవరున్నారంటే..?కొత్త ఆటగాళ్లు, తుది జట్టులో మార్పులు..గిల్, రాహుల్, కాంబోజ్ స్థానాలను భర్తీ చేయడానికి తిలక్ వర్మ, యశ్ ఠాకూర్, కుషాగ్రా భారత వన్డే జట్టులోకి ఎంపికయ్యారు. నాలుగో వన్డేకు తుది జట్టులో వీరిలో ఎవరు చోటు దక్కించుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అంచనా ప్రకారం, తుది జట్టులో పలు మార్పులు ఉండనున్నాయి. అంచనా ప్రకారం తుది జట్టు, కీలక మార్పులు:ఓపెనర్లు: రోహిత్ శర్మకు జోడిగా శుభమన్ గిల్ స్థానంలో ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశం ఉంది.బ్యాటింగ్ ఆర్డర్: ఫస్ట్ డౌన్‌లో విరాట్ కోహ్లీ, ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఉండనున్నారు.మధ్య వరస: కేఎల్ రాహుల్ స్థానంలో రుతురాజ్ గైక్వాడ్‌కు చేసుకునే అవకాశం ఉంది. సిరాజ్ ఎంపిక కానున్నాడు. అర్ష్‌దీప్ సింగ్, ఆక్యూబ్ నబి, గునూర్ బార్ కూడా తుది జట్టులో భాగం కావచ్చు.

దేశవ్యాప్తంగా మళ్లీ పెరిగిన పాల ధరలు.



సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మరో షాక్ తగిలింది. నిత్యవసరాల ధరలు ఆకాశానంటున్న వేళ మరో పిడుగు పడింది. పాల ధరలు కూడా దేశవ్యాప్తంగా మరోసారి పెరిగాయి. ప్రముఖ డెయిరీ సంస్థ మదర్ డెయిరీ, అమూల్ పాల ధరలను మరోసారి పెంచుతున్నట్లు ప్రకటన చేశాయి. ప్రతీ ఇంట్లో రోజూ పాలు తప్పనిసరిగా ఉపయోగిస్తుంటారు. ఇప్పుడు ధరలు పెరగడం వల్ల పాల వినియోగదారులకు భారీ షాక్ తగిలినట్లయింది.పాల ధరలను అమాంతం పెంచుతూ అమూల్, మదర్ డెయిరీ సంస్థలు ఇవాళ కీలక నిర్ణయం తీసున్నాయి. పెరిగిన కొత్త ధరలు నవంబర్ 12వ తేదీ నుంచే అమల్లోకి రానున్నాయి. దీంతో సామాన్యుడి నెలవారీ బడ్జెట్‌పై అదనపు భారం పడనుంది. మదర్ డెయిరీ లీటర్ పాలపై రెండు రూపాయల నుంచి నాలుగు రూపాయల వరకు ధరలను పెంచినట్లు ప్రకటించింది.

పాల ధరలను అమాంతం పెంచుతూ అమూల్, మదర్ డెయిరీ సంస్థలు ఇవాళ కీలక నిర్ణయం తీసున్నాయి. పెరిగిన కొత్త ధరలు నవంబర్ 12వ తేదీ నుంచే అమల్లోకి రానున్నాయి. దీంతో సామాన్యుడి నెలవారీ బడ్జెట్‌పై అదనపు భారం పడనుంది. మదర్ డెయిరీ లీటర్ పాలపై రెండు రూపాయల నుంచి నాలుగు రూపాయల వరకు ధరలను పెంచినట్లు ప్రకటించింది.

ఈ తాజా పెంపుతో ఫుల్ క్రీమ్ మిల్క్ లీటర్ ధర రూ.72 నుండి రూ.76కు చేరుకుంది. ఆవు పాలపై మూడు రూపాయలు పెరగడంతో లీటర్ ధర రూ.65కి చేరుకుంది. ఇక టోన్డ్, డబుల్ టోన్డ్ పాలపై రెండు రూపాయల చొప్పున ధర పెరిగింది. ఈ ఏడాదిలో మదర్ డెయిరీ పాల ధరలను పెంచడం ఇది రెండోసారిగా చెప్పవచ్చు.ఈ తాజా పెంపుతో ఫుల్ క్రీమ్ మిల్క్ లీటర్ ధర రూ.72 నుండి రూ.76కు చేరుకుంది. ఆవు పాలపై మూడు రూపాయలు పెరగడంతో లీటర్ ధర రూ.65కి చేరుకుంది. ఇక టోన్డ్, డబుల్ టోన్డ్ పాలపై రెండు రూపాయల చొప్పున ధర పెరిగింది. ఈ ఏడాదిలో మదర్ డెయిరీ పాల ధరలను పెంచడం ఇది రెండోసారిగా చెప్పవచ్చు.అటు అమూల్ సంస్థ కూడా మరోసారి పాల ధరలను పెంచింది. లీటర్ పాలపై రూ.2 నుంచి రూ.4 వరకు పెంచింది. టోన్డ్ మిల్క్‌పై రూ. 2, ఫుల్ క్రీమ్ మిల్క్‌పై రూ. 4 పెంచింది అమూల్ సంస్థ. రేపటి నుంచి వీటిని అమల్లోకి తీసుకురానుందని ప్రకటించింది. పశుగ్రాసం ధరలు, ప్యాకేజింగ్, ఫ్యూయెల్ చార్జీలు పెరగడమే ధరల పెంపునకు కారణమని ప్రకటన జారీ చేసింది.

పాడి రైతుల వద్ద పాల సేకరణ ఖర్చులు భారీగా పెరగడం వల్లే ధరలు పెంచాల్సి వచ్చిందని తెలిపింది. పాల ధరల పెంపుతో కేవలం పాల ప్యాకెట్ల ఖర్చు మాత్రమే కాకుండా పెరుగు, నెయ్యి, స్వీట్లు, టీ, కాఫీల ధరలు కూడా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మదర్ డెయిరీ, అమూల్ బాటలోనే ఇతర

ఐపీఎల్‌లో రూ.40 కోట్ల బ్లాక్‌మెయిల్ కలకలం.. ఆటగాళ్ల డిమాండ్లతో యజమానులకు టెన్షన్



ఐపీఎల్ 2027 మినీ వేలానికి ఇంకా సమయం ఉండగానే ఆటగాళ్ల ధరలపై ఆసక్తికర చర్చ మొదలైంది. వచ్చే ఏడాది జరగనున్న మెగా వేలానికి ముందు కొందరు స్టార్ ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే ఏకంగా రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు క్రిక్‌బజ్ నివేదిక వెల్లడించింది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య నలుగురు ఆటగాళ్ల మార్పిడి పూర్తయింది. రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్ జట్ల మార్పు కూడా అధికారికంగా జరిగింది. హార్దిక్ పాండ్యా ట్రేడ్‌పై మాత్రం ఇంకా ఊహాగానాలు కొనసాగుతున్నాయి.

రిటెన్షన్ కోసం రూ.40 కోట్లు

క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. కొందరు అగ్రశ్రేణి ఆటగాళ్లు తమను జట్టులో కొనసాగించాలంటే రూ.40 కోట్లు చెల్లించాలని ఫ్రాంచైజీలకు చెప్పినట్లు సమాచారం. వేలంలోకి వస్తే భారీ ధర పలికే అవకాశం ఉందని భావిస్తున్న ఆటగాళ్లు ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ డిమాండ్ చేసిన ఆటగాళ్ల పేర్లను నివేదిక వెల్లడించలేదు. ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక ఆటగాడి కోసం వేలంలో చెల్లించిన అత్యధిక ధర రూ.27 కోట్లు. 2025 వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఈ మొత్తానికి కొనుగోలు చేసింది. ఇప్పుడు రూ.40 కోట్ల రిటెన్షన్ డిమాండ్ నిజమైతే ఐపీఎల్‌లో ఆటగాళ్ల ధరల చర్చ మరింత వేడెక్కనుంది.

50 కోట్లకు పెరిగే అవకాశం

ప్రస్తుతం ఐపీఎల్‌లో ఒక్కో జట్టుకు ఆటగాళ్ల కొనుగోలు కోసం రూ.120 కోట్ల పర్స్ అందుబాటులో ఉంది. వచ్చే ఏడాది జరిగే మెగా వేలానికి ఈ మొత్తాన్ని సుమారు రూ.150 కోట్లకు పెంచే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. 2027 వేలం ప్రస్తుత వేలం చక్రంలో చివరి మినీ వేలం కానుంది. ఇందులో చాలా జట్లకు ఐదు నుంచి ఆరు ఖాళీలు మాత్రమే ఉండే అవకాశం ఉంది. అయితే 2028 సీజన్‌కు ముందు జరిగే మెగా వేలంలో జట్లు తమ ఆటగాళ్ల బృందాన్ని కొత్తగా నిర్మించుకోవాల్సి ఉంటుంది. ఈ మెగా వేలం 2027 డిసెంబర్‌లో జరిగే అవకాశం ఉందని కథనంలో పేర్కొన్నారు.

నవంబర్ 17 వరకు రిటెన్షన్ జాబితా గడువు

ఐపీఎల్ 2027 మినీ వేలానికి సంబంధించి ఆటగాళ్లను కొనసాగించే, విడుదల చేసే జాబితాలను సమర్పించేందుకు బీసీసీఐ గడువును రెండు రోజులు పొడిగించింది. తొలుత నవంబర్ 15గా నిర్ణయించిన చివరి తేదీని నవంబర్ 17కు మార్చింది. ఇక ఆటగాళ్ల వేలం డిసెంబర్ 16న గోవాలో జరగనుంది.

రూ.1 లక్షను రూ.6.5 లక్షలు చేసిన షేర్.. 2026లో ఏకంగా 500 శాతానికిపైగా రాబడి!



: స్టాక్ మార్కెట్‌లో కొన్ని షేర్లు ఇన్వెస్టర్లకు ఊహించని స్థాయిలో లాభాలను అందిస్తుంటాయి. అలాంటి షేర్లలో ఒకటిగా ప్రస్తుతం రాజ్వి లాజిట్రేడ్ లిమిటెడ్ (ూుయిజఱ ూశీశ్రశ్రీత్ఱీుఎవ క్ూఎ) నిలిచింది. ఈ కంపెనీ షేర్లు 2026లో భారీగా పెరిగి మల్టీబ్యాగర్ స్టాక్‌గా వార్తల్లో నిలిచాయి. ఏడాది ప్రారంభంలో ఈ షేర్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి కొనసాగించిన వారికి కొన్ని నెలల్లోనే ఆ పెట్టుబడి విలువ రూ.6 లక్షలకు పైగా చేరినట్లు నివేదికలు వెల్లడించాయి.

రూ.13 నుంచి రూ.83కు పెరిగిన షేర్ ధర:

2026 ప్రారంభంలో రాజ్వి లాజిట్రేడ్ షేర్ ధర సుమారు రూ.13 స్థాయిలో ఉండేది. నవంబర్ 9, 2026 నాటికి ఈ షేర్ ధర రూ.82.92 నుంచి రూ.83 స్థాయికి చేరింది. ఈ పెరుగుదలతో ఏడాది ప్రారంభం నుంచి సుమారు 535--566 శాతం వరకు రాబడిని అందించినట్లు వేర్వేరు మార్కెట్ నివేదికలు పేర్కొన్నాయి.రూ.1 లక్ష పెట్టుబడి రూ.6.35 లక్షలుగా

ఈ షేర్‌లో ఏడాది ప్రారంభంలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్ వద్ద అప్పట్లో సుమారు 7,657 షేర్లు ఉండేవి (రూ.13.06 ధరను పరిగణనలోకి తీసుకుంటే). నవంబర్ 9 నాటి రూ.82.92 ధర ప్రకారం వాటి విలువ సుమారు రూ.6.35 లక్షలకు చేరేది. అంటే పెట్టిన పెట్టుబడిపై సుమారు రూ.5.35 లక్షల లాభం వచ్చినట్లు లెక్క. అయితే ఇది గత ధరల ఆధారంగా వేసిన అంచనా మాత్రమే. బ్రోకరేజ్ ఛార్జీలు, పన్నులు, కొనుగోలు-అమ్మకం ధరల వ్యత్యాసం ఇందులో లెక్కించలేదు.

అసలు ఏం చేస్తుంది ఈ కంపెనీ?

రాజ్వి లాజిట్రేడ్ ఒక లిస్టెడ్ లాజిస్టిక్స్ కంపెనీ. రవాణా, షిప్పింగ్, కార్గో హ్యాండ్లింగ్, వేర్‌హౌసింగ్, పోర్ట్ లాజిస్టిక్స్, ఆఫ్‌షోర్ లాజిస్టిక్స్ వంటి సేవలతో ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. గుజరాత్‌లోని గాంధీధామ్ కేంద్రంగా కంపెనీకి కార్యకలాపాలు ఉన్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి.

కంపెనీ ఆర్థిక ఫలితాల్లోనూ వృద్ధి

2026 సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 36 శాతం పెరిగినట్లు. నికర లాభం రూ.13.26 లక్షల నుంచి రూ.53.91 లక్షలకు చేరినట్లు నివేదికలు చెబుతున్నాయి. అలాగే కంపెనీ అప్పులు లేదా బాధ్యతలు మార్చి నెలలోని రూ.15.69 కోట్ల నుంచి సెప్టెంబర్ చివరి నాటికి రూ.9.50 కోట్లకు తగ్గినట్లు తెలిపింది.

ఐపీఎల్‌లోకి మరో 2 కొత్త జట్లు..? బీసీసీఐ మాస్టర్ ప్లాన్ ఇదే..!



ఐపీఎల్ అభిమానులకు ఒక ఆసక్తికరమైన వార్త..! ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మరో రెండు కొత్త జట్లు చేరబోతున్నాయా? ఇప్పటికే పది జట్లతో జరుగుతున్న ఈ మెగా టోర్నీని 12 జట్లకు విస్తరించాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా పుణె, వడోదర నగరాలు కొత్త జట్లకు కేంద్రాలుగా మారే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఒక్కో కొత్త జట్టు విలువ వెయ్యి కోట్ల రూపాయలు కాదు.. ఏకంగా వేల కోట్ల రూపాయలకు చేరవచ్చని అంచనా! అసలు బీసీసీఐ ప్రణాళిక ఏంటి? తెలుసుకుందాం.ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రపంచ క్రికెట్‌లో అత్యంత విలువైన టీ20 లీగ్‌లలో ఒకటి. ఈ టోర్నీకి ఉన్న ఆదరణ, వ్యాపార అవకాశాలను దృష్టిలో పెట్టుకుని మరో రెండు జట్లను చేర్చే అంశంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×) ప్రాథమిక చర్చలు ప్రారంభించినట్లు మింట్ కథనం వెల్లడించింది.ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే 2028 సీజన్ నుంచి కొత్త జట్లు బరిలోకి దిగే అవకాశం ఉంది. ముఖ్యంగా తదుపరి మీడియా హక్కుల కాలం 2028 నుంచి 2032 వరకు ఉండటంతో, అదే సమయంలో లీగ్‌ను విస్తరించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కొత్త జట్ల కోసం పరిశీలనలో ఉన్న నగరాల్లో పుణె, వడోదర ముందంజలో ఉన్నట్లు సమాచారం.ముంబై ఇండియన్స్ నుంచి ఔట్.. లిస్టులో ఎవరున్నారంటే..?

ఎక్కువమంది చదివినది: ఎఱఽవశీ: 3.2 ఓవర్లలో 7 పరుగులు.. హ్యాట్రిక్‌తోపాటు 6 వికెట్లు.. టీమిండియా బౌలర్ నయా రికార్డ్ గుర్తుందా..?వడోదర గుజరాత్‌లోని ప్రముఖ క్రికెట్ కేంద్రం. అహ్మదాబాద్‌కు కూడా ఈ నగరం దగ్గరగా ఉంటుంది. ఇప్పటికే గుజరాత్ టైటాన్స్ అహ్మదాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తోంది. దీంతో వడోదరకు కొత్త జట్టు వస్తే గుజరాత్‌లో క్రికెట్ పోటీ మరింత ఆసక్తికరంగా మారవచ్చు.ఇక పుణెకు ఐపీఎల్‌తో పాత అనుబంధం ఉంది. గతంలో పుణె వారియర్స్ ఇండియా, రైజింగ్ పుణె సూపర్‌జెయింట్ జట్లు ఈ నగరానికి ప్రాతినిధ్యం వహించాయి. ఇప్పుడు మళ్లీ పుణెకు కొత్త జట్టు వచ్చే అవకాశం ఉందనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.మింట్ కథనం ప్రకారం ఒక్కో కొత్త జట్టు విలువ ఒక బిలియన్ డాలర్లకు మించి ఉండవచ్చని అంచనా. అంటే భారత కరెన్సీలో సుమారు 9 వేల కోట్ల రూపాయలకు పైగా ఉండే అవకాశం ఉంది.కొన్ని అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు, పశ్చిమ ఆసియా పెట్టుబడి నిధులు, భారతీయ వ్యాపార సంస్థలు ఈ అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు కథనం పేర్కొంది. అయితే ఇవన్నీ ప్రాథమిక చర్చల దశలో ఉన్న అంశాలే. కొత్త జట్ల యజమానులు ఎవరు? ఎప్పుడు అధికారిక ప్రకటన వస్తుంది? అనే విషయాలపై ఇంకా స్పష్టత లేదు.ఇటీవలే రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల యాజమాన్యాల్లో భారీ పెట్టుబడులు జరిగాయి. ఈ పరిణామాలు ఐపీఎల్ జట్ల వ్యాపార విలువ ఎంతగా పెరుగుతోందో తెలియజేస్తున్నాయి.

రైల్వే టికెట్ల ధరలు తగ్గింపు.. ఏకంగా రూ.75 డౌన్.. ప్రయాణికులకు భారీ గుడ్ న్యూస్..



ప్రయాణికులకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ తెలిపింది. కొన్ని రైళ్లల్లో టికెట్ ధరలను తగ్గించనున్నట్లు ప్రకటించింది. 2027 జనవరి 1 నుంచి ఈ తగ్గింపు అమల్లోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. క్లాస్‌ను బట్టి ఒక్కో టికెట్‌పై రూ.15 నుంచి రూ.75 వరకు తగ్గవచ్చు. దేశవ్యాప్తంగా ఏకంగా 40కిపైగా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చనుంది. వేగం అందుకోనందున జనవరి 1 నుంచి ఈ రైళ్లకు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ హోదా తప్పించి సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చనుంది. సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు టికెట్ ధరలు వేర్వేరుగా ఉంటాయి. దీంతో రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలోని టికెట్ ధరలే వీటికి వర్తించనున్నాయి. దాదాపు 47 రైళ్లల్లో టికెట్ ఛార్జీలు తగ్గనున్నాయి.గంటకు 55 కిలోమీటరల్ వేగం అందుకోవడంలో వైఫల్యం చెందినందుకు దేశంలోని 47 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జనవరి 1 నుంచి సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లుగానే పరిగణించనున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. సూపర్ ఫాస్ట్ హోదాను తొలగించి సాధారణ ఎక్స్‌ప్రెస్ సర్వీసులుగా నడపనుంది. దీంతో వీటిల్లో టికెట్ల ధరలు తగ్గుతుండటం సామాన్య ప్రయాణికులకు ఊరటగా చెప్పవచ్చు. అలాగే ఈ రైళ్ల నెంబర్లు, సర్ ఛార్జ్ మారనుండగా.. టైమ్ షెడ్యూల్ ఎప్పటిలాగే ఉంటుంది. రైల్వే నిబంధనల ప్రకారం సూపర్ ఫాస్ట్ ట్రైన్ రెండు దిశల్లోనూ కనీసం గంటకు 55 కిలోమీటర్ల వేగంతో వెళ్లాల్సి ఉంటుంది. రైల్వేశాఖ పరిశీలనలో ఈ రైళ్లు వేగాన్ని అందుకోలేకపోయినట్లు తేలింది. దీంతో రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్‌లుగా వాటిని మార్చనున్నారు. సెంట్రల్ రైల్వే పరిధిలో జూమీ-పూణే ప్రగతి, ఝా-అయోధ్య కంటోన్మెంట్ తులసితో సహా 18 సర్వీసులు ఉన్నాయి. ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో సప్త క్రాంతితో సహా 20 సర్వీసులు ఉన్నాయి. తానక్‌పూర్-ఢిల్లీ, డెహ్రాడూన్-కాశ్‌గోదమ్‌తో సహా మరో ఎనిమిది ఉత్తరాఖండ్ మార్గాలు ఉండగా.. గోవా ఎక్స్‌ప్రెస్ కూడా జాబితాలో ఉంది.

ఛార్జీలు ఎంత తగ్గుతాయంటే..?

ఈ రైళ్లల్లో జనవరి 1 నుంచి సెకండ్ క్లాస్ టికెట్ల ధర రూ.15, స్లీపర్ క్లాస్ ఛార్జీ రూ.30, ఏసీ చైర్ కార్, థర్డ్ టైర్, సెకండ్ టైర్ టికెట్ ధర రూ.45, ఏసీ ఫస్ట్ క్లాస్ టికెట్ల ధర రూ.75



రామాయణ' సినిమాకు మహేష్ బాబు తనయుడి

సూపర్ స్టార్ మహేష్ బాబు తనయుడు గౌతమ్ ఘట్టమనేని త్వరలోనే హీరోగా ఎంట్రీ ఇచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే ఈ స్టార్ కిడ్ సినిమాల్లోకి రాక ముందే బాగా హైలెట్ అవుతున్నాడు. ముఖ్యంగా ఈ మధ్యన సినిమాలకు రేటింగ్ లు, రివ్యూలు అంటూ తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు గౌతమ్. ఇటీవల నాని నటించిన 'ది ప్యారడైజ్' చిత్రానికి షాకింగ్ రివ్యూ అండ్ రేటింగ్ ఇచ్చి వార్తల్లో నిలిచిన గౌతమ్ తాజాగా రామాయణ సినిమాపై తన అభిప్రాయాలను పంచుకున్నాడు. కాగా ఇప్పటివరకు చాలా సినిమాలు చాలా తక్కువ రేటింగ్ ఇచ్చిన గౌతమ్ 'రామాయణ' సినిమాకు 4.5 రేటింగ్ ఇవ్వడం విశేషం. ఈ సినిమా తనను ఎంతో ఆశ్చర్యపరిచిందంటూ ప్రశంసలు కురిపించాడు గౌతమ్. 'రామాయణ' సినిమా చూశాక నా మనసు పూర్తిగా కరిగిపోయింది, మాటలు రావడం లేదు. ఇందులో సీజీఐ, స్క్రిప్ట్, డైరెక్షన్, నటన అన్నీ అత్యద్భుతంగా ఉన్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ ఎప్పటిలాగే అద్భుతమైన నటన కనబరిచారు. కానీ రావణాసురుడి పాత్రలో యష్ నటన మాత్రం నన్ను విపరీతంగా ఆకట్టుకుంది. ఆయన నటన అసాధారణం, అద్భుతం అంతే! ప్రతి ఒక్కరూ కచ్చితంగా చూడాల్సిన సినిమా ఇది. భారతీయ సినిమా సత్తా ఏంటో చాటిచెప్పే ఒక నిజమైన నిదర్శనం ఈ రామాయణం చిత్రం' అని తన రివ్యూలో కొనియాడారు గౌతమ్. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ గా మారింది.ఖురాన్, బైబిల్‌ను మార్చే ధైర్యం ఉందా? శక్తిమాన్ తీవ్ర ఆగ్రహంకాగా నితేష్ తివారీ తెరకెక్కించిన రామాయణ సినిమాలో రణ్ బీర్ కపూర్ రాముడిగా నటించాడు. అలాగే సీతాదేవిగా సాయి పల్లవి యాక్ట్ చేసింది. ఇక రావణాసుడి పాత్రలో యష్ అభినయం నెక్ట్స్ లెవెల్ అని చెప్పవచ్చు. వీరితో పాటు సన్నీ డియోల్, శోభన, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, హరీశ్ ఉత్తమన్, ఫైసల్ మాలిక్, వివేక్ ఒబెరాయ్, కునాల్ కపూర్, ముకేశ్ తివారి, అనుపమ్ ఇక రావణాసుడి పాత్రలో యష్ అభినయం నెక్ట్స్ లెవెల్ అని చెప్పవచ్చు. వీరితో పాటుఖేర్, సౌరబ్ సచ్‌దేవ్, రవి దూబే, ఆదినాథ్ కొఠారే, నితీశ్ శర్మ తదితరులు ఈ మూవీలో వివిధ పాత్రలు పోషించారు. నమిత్ మల్హోత్రాకు చెందిన 'ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్', యష్‌కు చెందిన 'మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్', 'డీఎన్ఈజీ' సంస్థలు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించాయి. ఫేమస్ మ్యూజిక్ కంపోజర్స్ హన్స్ జిమ్మర్, ఏ ఆర్ రెహమాన్ సంయుక్తంగా ఈ సినిమాకు స్వరాలను సమకూర్చారు.



ఓటీటీలోకి వచ్చేసిన 'జైలర్ 2'.. తెలుగుతో సహా 5 భాషల్లో రజనీకాంత్ రూ.830 కోట్ల సినిమా స్ట్రీమింగ్

కోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్- దర్శకుడు నెల్సన్ కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ సినిమా 'జైలర్ 2'. గతంలో వచ్చిన 'జైలర్' సినిమాకు ఇది సీక్వెల్. దసరా కానుకగా అక్టోబర్ 15న థియేటర్లలో విడుదలైన 'జైలర్ 2' సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. కనీవిని ఎరుగని కలెక్షన్లు సాధించి బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టేసింది. రజనీకాంత్ కెరీర్ లోనే కాదు కోలీవుడ్ సినిమా ఇండస్ట్రీ చరిత్రలో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా జైలర్ 2 రికార్డుల కెక్కింది. ఇప్పటివరకు ఈ సినిమాకు సుమారు రూ. 830 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చినట్లు ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. రజనీకాంత్ స్టైల్, స్వాగ్, యాక్షన్ సీకట?్వస్, నెల్సన్ డైరెక్షన్ అన్నిటికీ మించి అనిరుధ్ బీజీఎమ్ జైలర్ 2 సినిమాను ఇండస్ట్రీ హిట్ గా నిలిపాయి. కాగా తమిళనాడులో ఇప్పటికీ చాలా చోట్ల జైలర్ 2 సినిమా థియేటర్లలో ఆడుతోంది. బుధవారం (నవంబర్ 11) ఈ సినిమాకు బుక్ మై షోలో 7 వేలకు పైగా టికెట్లు బుక్ అవ్వడం విశేషం. అయితే ఇంతలోనే జైలర్ 2 సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులు ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. నవంబర్ 12 నుంచే రజనీ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకొస్తామని ఇదివరకే అధికారికంగా ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే గురువారం అర్ధరాత్రి నుంచే జైలర్ 2 సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రస్తుతం ఈ సినిమా పాన్ ఇండియా లెవల్లో తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కు అందుబాటులో వచ్చేసింది.విద్యాబాలన్ మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్, జాకీ ష్రాఫ్, హృతిక్ రోషన్, విజయ్ సేతుపతి, మిథున్ చక్రవర్తి, సూరజ్ వెంజరమూడు, యోగిబాబు, మిర్నా మేనన్, రిత్విక్, మేఘనా రాజ్.. ఇలా ఎంతో మంది స్టార్స్ వివిధ పాత్రలు పోషించారు. అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం సమకూర్చారు.

కొత్త ఇంట్లోకి అడుగు పెట్టిన యాంకర్ శ్రీముఖి



స్టార్ యాంకర్ శ్రీముఖి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, వాక్చాతుర్యంతో అందరినీ ఇట్టే కట్టిపడేస్తోంది బుల్లితెర రాములమ్మ. ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై ఉన్న టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం ఈ అందాల యాంకరమ్మ టీవీ షోస్ తో పాటు సినిమా ఈవెంట్లకు కూడా హోస్ట్ గా వ్యవహరిస్తోంది. అలాగే అప్పుడప్పుడు సినిమాల్లోనూ మెరుస్తోంది. వీటితో పాటు అదనంగా పలు వ్యాపారాలను కూడా ప్రారంభించిందీ స్టార్ యాంకర్. ఇక సోషల్ మీడియాలోనూ భారీగా ఆదాయం ఆర్జిస్తోందీ అందాల యాంకరమ్మ. మొత్తానికి ప్రొఫెషనల్ కెరీర్ పరంగా నిత్యం బిజీ బిజీగా ఉంటోంది శ్రీముఖి. ఇదే క్రమంలో ఆస్తులు కూడా భారీగానే కూడబెట్టిందని సమాచారం. ఇప్పటికే హైదరాబాదులో ఆమెకు సుమారు మూడు లగ్జరీ ఇళ్లు ఉన్నాయని తెలుస్తోంది. తాజాగా దీపావళి పండగను పురస్కరించుకుని శ్రీముఖి మరో ఖరీదైన లగ్జరీ ఇంటిని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ కొత్త ఇంటి గృహప్రవేశానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. వీటిని చూసిన పలువురు సినీ ప్రముఖులు, సినీ అభిమానులు శ్రీముఖికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.ఖురాన్, బైబిల్‌ను మార్చే ధైర్యం ఉందా? శక్తిమాన్ తీవ్ర ఆగ్రహందీపావళి పండుగ సందర్భంగా శ్రీముఖి ప్రత్యేకంగా లక్ష్మీదేవి పూజలు చేసి తమ కొత్త ఇంట్లోకి అడుగు పెట్టారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు కూడా శ్రీముఖి సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆమె వెంట తల్లిదండ్రులు కూడా ఉన్నారు. కాగా శ్రీముఖి తన ఇంటిని అద్భుతమైన ఇంటీరియర్ డిజైన్ తో తన అభిరుచికి అనుగుణంగా తీర్చిదిద్దుకున్నారని తెలుస్తోంది. కాగా విశాలమైన స్థలంలో విస్తరించి ఉన్న ఈ ఇంటి కోసం శ్రీముఖి బాగానే ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. కాగా శ్రీముఖి ఇప్పుడు టాప్ మోస్ట్ యాంకర్. ఒక్కో ఎపిసోడ్ కోసం సుమారు 2.5 లక్షల వరకు రెమ్యూనరేషన్ అందుకుంటోంది. బుల్లితెర కార్యక్రమాలతో మాత్రమే కాకుండా బిజినెస్ వ్యవహారాలు అలాగే సోషల్ మీడియా ద్వారా కూడా శ్రీముఖి భారీగా సంపాదిస్తోంది. ఇలా ప్రతి నెల లక్షల్లోనే సంపాదిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భారీగా ఆస్తులను కూడబెడుతోంది.



పెళ్లి చేసుకున్న అనిరుధ్- కావ్యా మారన్.

ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచంద్రన్ ఓ ఇంటివాడయ్యాడు. ఎస్ఆర్‌హెచ్ కో ఓనర్ కావ్య మారన్ తో కలిసి కొత్త జీవితం ప్రారంభించాడు. బుధవారం (నవంబర్ 11) గ్రీస్ వేదికగా వీరి వివాహం అట్టహాసంగా జరిగింది. ఇరు కుటుంబ సభ్యులతో పాటు తమిళనాడు మాజీ సీఎం స్టాలిన్, సూపర్ స్టార్ రజనీకాంత్ తదితరులు ఈ గ్రాండ్ వెడ్డింగ్ కు హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించారు. కాగా పెళ్లి వేడుక అనంతరం స్వయంగా అనిరుధ్ పెళ్లి ఫొటోను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశాడు. వధువు కావ్యతో కలిసున్న ఫొటోను షేర్ చేస్తూ మై వన్స్ ఇన్ లైఫ్ టైమ్.. ఫర్ ఏ లైఫ్ టైమ్' అంటూ క్రేజీ క్యాప్షన్ ఇచ్చాడు అనిరుధ్. తన పోస్ట్ కు లవ్ ఎమోజీ కూడా జత చేశాడు. ప్రస్తుతం కావ్య- అనిరుధ్ ల పెళ్లి ఫొటోస్ సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతున్నాయి. పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు కొత్త దంపతులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు.కాగా గ్రీస్‌లో బీచ్ వెడ్డింగ్‌లు ఎలాగైతే ఘనంగా జరుపుకుంటారో, అదే విధంగా అనిరుధ్, కావ్య మారన్‌ల వివాహం కూడా చాలా వైభవంగా జరిగింది. పెళ్లి వేడుకలో అనిరుధ్ సంప్రదాయ ఐవరీ లుక్‌లో మెరిశాడు. మ్యాచింగ్ కుర్తా-వేష్టీపై చక్కటి ఎంబ్రాయిడరీ ఉన్న లాంగ్ జాకెట్ ధరించి క్లాసిక్‌గా కనిపించాడు. కావ్య బ్లష్-పింక్ లెహెంగాలో మెరిసిపోయింది. సీక్విన్ వర్క్, సున్నితమైన ఎంబ్రాయిడరీతో ఉన్న లెహెంగా, మ్యాచింగ్ బ్లౌజ్, స్టేట్‌మెంట్ చోకర్, చెవికమ్మలతో ఆమె లుక్ అందరినీ ఆకట్టుకుంది. కో-ఆర్డినేటెడ్ పాస్టెల్ దుస్తుల్లో ఈ జంట ఎంతో ఎలిగెంట్‌గా కనిపించింది.ఈ వివాహానికి కలానిధి మారన్ , అనిరుధ్ కుటుంబ సభ్యులు భారీగా హాజరయ్యారు. అలాగే రజనీకాంత్, లతా రజనీకాంత్, ఎం.కె. స్టాలిన్, దుర్గా స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్, ఐశ్వర్య రజనీకాంత్, సౌందర్య రజనీకాంత్ సహా పలువురు సినీ తారలు, రాజకీయ ప్రముఖులు ఈ వివాహానికి హాజరయ్యారు. ఇక వివాహం తర్వాత నవంబర్ 21న చెన్నైలో ఘనంగా వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఈ విందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తో సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారని సమాచారం. అలాగే టాలీవుడ్, బాలీవుడ్ నుంచి కూడా పలువురు తారలు వెళ్లనున్నట్లు సమాచారం.



కమల్‌హాసన్ కొత్త సినిమాకు వివాదాల సెగ.. 'సండియర్' పేరుపై రచ్చ!

సండియర్... ఈఒక్క పదం చుట్టూ రాజకీయంగా, సామాజికంగా పెద్ద రాద్ధాంతమే జరుగుతోంది తమిళనాట. నవంబర్ 7న తన పుట్టినరోజు సందర్భంగా కమల్‌హాసన్ కొత్త సినిమా టైటిల్‌ను ప్రకటించాడు. సండియర్ పేరు వినపడగానే కొన్ని పార్టీలు నొసలు ముడివేశాయి.. మరికొందరు రెండు దశాబ్దాలు వెనక్కి వెళ్లి అప్పట్లో జరిగిన వివాదాన్ని గుర్తు చేసుకున్నారు. మరికొందరు పోలీస్ స్టేషన్ మెట్లెక్కారు. ఇంకొందరు కమల్‌హాసన్‌పై విమర్శలబాణాలు ఎక్కుపెట్టారు. పాత గాయాలను మళ్లీ కెలికేలా టైటిల్ ఉందంటూ తమిళనాడులోని పుదియ తమిళగం అనే పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. సినిమా పేరు మార్చకపోతే దక్షిణ తమిళనాడులో ఉద్రిక్తతలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది.అంతేకాదు సినిమా టీజర్ కూడా హింసను ప్రేరేపించేలా డిజైన్ చేశారని, ప్రతీకారం రక్తపాతంతోనే తీరుతుంది..అంటూ రెచ్చగొట్టే డైలాగ్స్ ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది కచ్చితంగా సామాజికంగా విద్వేషాలను రెచ్చగొట్టే సినిమానే అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

సండియర్ టైటిల్ వివాదం..ఇప్పుడే కొత్తగా పుట్టింది కాదు. చాలా ఓల్డ్‌ది. 2003లోనే కమల్‌హాసన్ 'సండియర్' పేరుతో సినిమా చేయాలనుకున్నాడు. అప్పట్లోనే పుదియ తమిళగం పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ పదం ఆధిపత్య సామాజికవర్గాలను గొప్పగా చూపించడమే కాకుండా, దక్షిణ తమిళనాడులో కత్తుల సంస్కృతిని పెంచే ప్రమాదం ఉందని ఆరోపించింది. ఈవివాదంతో అప్పట్లో సండియర్ షూటింగ్ ఆగిపోయింది. కమల్‌హాసన్ అప్పటి ముఖ్యమంత్రి జయలలితను కలిసి సమస్యను పరిష్కరించుకోవాలని ప్రయత్నించినా కుదరలేదు. టైటిల్ మార్చాలని ప్రభుత్వంవైపు నుంచి కూడా ఒత్తిడి వచ్చింది. చివరకు వెనక్కి తగ్గి సినిమా పేరును విరుమాండి'గా మార్చి రిలీజ్ చేశారు కమల్‌హాసన్. అలా అప్పట్లో ముగిసిన వివాదం.. మళ్లీ ఇప్పుడు అదే టైటిల్‌తో కొత్త సినిమా ప్రకటన రావడంతో మళ్లీ తిరిగి మొదలైంది. 'సండియర్' అంటే మొండితనం, దూకుడు, ఆధిపత్య ధోరణి కలిగిన వ్యక్తి, రౌడీ అనే అర్థాలు వస్తాయి. అయితే దక్షిణ తమిళనాడులో ఈ పదానికి ప్రత్యేకమైన సామాజిక, రాజకీయ నేపథ్యం ఉందని పుదియ తమిళగం పార్టీ చెబుతోంది."2003లో సండియర్ పేరుతోనే కమల్‌హాసన్ సినిమా తీసేందుకు ప్రయత్నించి వెనక్కి తగ్గారు. ఇప్పుడు అదే పేరుతో, చేతిలో కత్తి.. రక్తం కారుతున్న దృశ్యాలతో పాటు.. ప్రతీకారానికి ప్రతీకారమే సమాధానం అంటూ ప్రచార చిత్రాలను విడుదలే చేశారు. ఇది దక్షిణ తమిళనాడులో రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకునే అవకాశం ఉంది. మామూలుగా నటుడిగా సినిమా తీస్తే సరే. ఆయన ఇప్పుడు ఒక ప్రజాప్రతినిధి, ఒక రాజ్యసభ ఎంపీ. అలాంటి వ్యక్తి ఇలాంటి సినిమాలు తీయకూడదు" అని పుదియ తమిళగం పార్టీ బాబు

హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరీ.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్

రేగోడు మండలంలో ఇద్దరు చిన్నారులతో సహా వివాహిత అదృశ్యం



ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 12 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :తన ఇద్దరు ఆడపిల్లలతో కలిసి అత్తగారి ఇంటి నుండి బయలుదేరినఓవివాహిత అదృశ్యమైన ఘటన మెదక్ జిల్లా రెగోడ్ మండలం మార్పల్లి, గ్రామంలోచోటుచేసుకుంది,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మార్పల్లి, గ్రామానికి చెందిన మన్నె కిష్టయ్య,పెద్ద కుమారుడు నవీన్కుఆరేళ్ల క్రితం రేణుక, (26)తో వివాహమైందివీరికి నిఖిత, (5), నిత్యశ్రీ,(3) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఎనిమిదినెలలఎక్రితంనవీన్ ,మరణించడంతో, రేణుక, తన ఇద్దరు పిల్లలతో కలిసి జోగిపేటలోని వాసముంటోంది. దీపావళి పండుగ కోసం ఈ నెల 7న రేణుక తన పిల్లలతో కలిసి అత్తగారి ఊరైన మార్పల్లికి వచ్చింది. తిరిగి ఈ నెల 9న ఉదయం 9 గంటల సమయంలో జోగిపేటకు,వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది,అయితే, ఆమె జోగిపేటకు, చేరుకోకపోవడంతో పాటు, ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు జోగిపేటతో పాటు బంధువుల ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో గాలించారు, ఎక్కడా ఆచూకీలభించకపోవడంతో, మామ మన్నె కిష్టయ్య, రెగోడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై పి.పోచయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.....

నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి లేనియెడల వారిపై చట్టరీత్యా చర్యలు

● తాసిల్దార్ జగదీశ్వర్

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 12ఏటూరు నాగారం :ఏటూరు నాగారం మండల కేంద్రంలో కిరాణా షాప్ యజమానులకు అలాగే బియ్యం విక్రయ దారులకు ఏటూరు నాగారం తాసిల్దార్ జగదీశ్వర్ హెచ్చరిక జారీ చేశారు
తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న బియ్యం ధరల ప్రకారమే అమ్మ కాలు కొనుగోలు జరగాలని తెలియజేశారు దీనిని అతిక్రమించి ఎవరైనా అమ్మినచో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు బియ్యం రకాలు



1బిపిటి. 66రూపాయలు
2 తెలంగాణ సోనా 74 రూపాయలు
3 79 రూపాయలు ధరలు
నిర్ణయించడం జరిగింది ఇట్టి ధరలకు కొనుగోలుదారులు అమ్మకం దారులు గమనించ వలసిందిగా కోరుతూ ప్రతి షాప్ నందు ఇట్టి పోస్టర్ను అతికించుకొని ఉండాలని తెలియజేశారు అలాగే ఇట్టి ధరల కన్నా ఎక్కువ విక్రయించిన వారిపై కేసు నమోదు చేస్తూ వారి షాపు సీజ్ చేస్తామని తెలియజేశారు ఎవరైనా ఎక్కువ ధరకు విక్రయించినట్లయితే ఈ నెంబర్ కు ఫోన్ చేసి 9440450824
సమాచారం తెలపాలని కోరారు

ఎల్నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు పంటల మార్పిడిపై అవగాహన

● నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి వ్యవసాయ అధికారి శ్వేత కుమారి



కొల్చారం, నవంబర్ 12 (ప్రజాబలం): ప్రతినిధి:ఎల్నినో ప్రభావాల నేపథ్యంలో పంటల మార్పిడి, నీటి సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించేందుకు కొల్చారం మండలంలోని అంసాన్పల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గీతా రమేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా రానున్న వర్షాకాల పరిస్థితులు, భూగర్భ జలమట్టం తగ్గుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపు చర్యలపై రైతులకు అధికారులు వివరించారు.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి మాట్లాడుతూ.. భూగర్భ జలమట్టం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా మొక్కజొన్న, జొన్న, పెసర, మినుము, అలసంద, పొద్దుతిరుగుడు, వేరుశనగ వంటి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అనుకూలమైన భూములు, నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో ఆయిల్పామ్ సాగు చేపట్టి దీర్ఘకాలిక ఆదాయం పొందే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు రుతుపవనాల రాక, వర్షాల పరిస్థితులు, విత్తనాలు వేసేందుకు అనువైన సమయంపై అవగాహన కల్పించారు. నీటి లభ్యతను బట్టి ఆకుకూరలు, బెండ, గోరుచిక్కుడు వంటి కూరగాయలు సాగు చేయాలని, డ్రిప్ సౌకర్యం ఉన్న రైతులు టమాటా, మిరప, బీరకాయ, కాకరకాయ, సొరకాయ వంటి పంటలను సాగు చేసుకోవచ్చని వివరించారు.డ్రిప్ ఇరిగేషన్ పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వివరిస్తూ ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, చిన్న, సన్నకారు, బీసీ రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.
ఏపీఓ మాట్లాడుతూ వి.బి.జి. రామ్ జీ పథకం ద్వారా గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చేపట్టే పనులను వివరించారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవడంతో పాటు గ్రామస్థాయిలో కమ్యూనిటీ సోక్పిట్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్ చారి మండల విద్యుత్తు శాఖ ఏఈ మహమ్మద్ అలీ, ఏపీవో మహిపాల్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

తల్లిదండ్రులను పట్టించుకోకుంటే... 'రూ.10 వేల కోత'కు రంగం సిద్ధం



● చట్టం అమలుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 12 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా :వృద్ధాప్యం లోఉన్న తల్లి దండ్రులను పట్టించుకోని ప్రభుత్వ ఉద్యోగుల వేతనం నుంచి నిర్దేశిత మొత్తాన్ని తగ్గించి, వారి ఖాతాల్లో జమ చేయాలన్న చట్టం అమలుకు తెలంగాణ సర్కారు సిద్ధమైంది, ప్రతి నెలా ఉద్యోగి మొత్తం వేతనంలో 15% లేదా రూ. 10 వేలు ఈ రెండింటిలో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని చెల్లించనుంది,దీనికి సంబంధించి ఇప్పటికే 'తెలంగాణ ఉద్యోగుల జవాబు దారీతనం, తల్లిదండ్రుల సహాయ పర్యవేక్షణ చట్టం -2026ను ప్రభుత్వం ఆమోదించిన విషయం తెలిసిందే,తాజాగా దీని అమలుకు వయో వృద్ధుల సంక్షేమశఖ నిబంధనలు రూపొం దించి..ఆమోదానికి ప్రభుత్వానికి పంపిం చింది, కొత్త చట్టం కింద ఇప్పటికే రాష్ట్రంలో ఐదు ఫిర్యాదులు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి.....

కొంషెట్ పల్లి గ్రామంలో రెచ్చిపోతున్న బోర్ మోటార్ కేబుల్ దొంగలు



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాబలం)(నవంబర్ 12): వికారాబాద్ జిల్లా:మార్పల్లి మండల పరిధిలోని కొంషెట్ పల్లి గ్రామంలో ఇటీవల బోర్ మోటార్ కేబుల్ దొంగలు రెచ్చిపోతున్నారు. గ్రామానికి చెందిన రైతుల పొలాల వద్ద ఉన్న బావి మోటార్లు, బోర్ మోటార్ల కేబుల్ వైర్లను గుర్తుతెలియని దుండగులు వరుసగా దొంగిలిస్తున్నారు. ఈ దొంగలకు గ్రామానికి చెందిన కొందరు పెద్దల అండదండలు ఉండవచ్చు? అందుకే వారు ఎటువంటి భయం లేకుండా వరుస గా దొంగతనాలు చేస్తున్నారు అని స్థానికులు ఆరోపిస్తున్నారు.
వరుస దొంగతనాలపై వారం రోజుల క్రితమే పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సరైన పంట దిగుబడి లేక, పంటలు పండక అప్పుల ఊబిలో కూరుకుపోయామని, దీనికి తోడు వేల రూపాయల విలువైన కేబుల్ వైర్లు చోరీకి గురవడంతో ఆర్థికంగా మరింత భారం పడుతోందని వారు వాపోతున్నారు.
తక్షణమే పోలీసు ఉన్నతాధికారులు స్పందించి, గ్రామంలో నిఘా పెంచి దొంగతనాలను అరికట్టాలని, చోరీకి పాల్పడుతున్న వారిని గుర్తించి కఠినంగా శిక్షించడంతో పాటు తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు, పట్లోళ్ల నర్సప్ప పటేల్, ముష్టి ప్రభు,వు చిన్నమల్లప్ప గారి మంజునాథ్ ,మన్నే బాలరాజ్ ,లింగంపల్లి మహబూబ్మియా ,కొంచెం సిద్ధప్ప గారి సందీప్, మన్నేపర్వతమ్మ, ఇలా గ్రామంలో అనేకమంది దాదాపు 20 నుండి 30 వరకు బాధ్యత కుటుంబాలు ఉన్నాయి కాబట్టి అధికారులు వెంటనే స్పందించి నేరస్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు ఆవేదన పరుస్తూ అధికారుల దృష్టికి తీసుకురావడం
జరుగుతుందని తెలిపారు

భూమి సర్వేలో పాల్గొన్న తాసిల్దార్ జగదీశ్వర్



● రీ సర్వేలో సమస్యలు లేకుండా పరిష్కరించుకోండి
● రెవెన్యూ అధికారులకు సహకరించండి

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 12:బుధవారం ఏటూర్ నాగారం మండల పరిధిలోని కొండాయి గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వేను ఏటూరునాగారం తహసిల్దార్ జి.జగదీశ్వర్ పరిశీలించారు గ్రామ సర్పంచ్ మరియు ,గ్రామంలోని రైతులతో గ్రామ పెద్దలతో రీ సర్వే గురించి మాట్లాడుతూ సర్వే నిర్వహించు క్రమంలో హద్దులను సరిగా సర్వేర్లకు చూపించాలని తెలిపినారు సర్వే నిర్వహిస్తున్న సర్వేయర్లకు సలహాలు సూచనలు చేస్తూ రీ సర్వే నిర్వహించినప్పుడు చుట్టుప్రక్కల రైతులు ఉండే విధంగా చూసుకోవాలని రైతుల వారిగా వివరాలు సక్రమంగా రికార్డుల యందు నమోదు చేసుకోవాలని లాంగి ట్యూడ్/లాటి ట్యూడ్ లను సరిగా నమోదు చేయాలని తెలిపినారు కార్యక్రమంలో సిహెచ్ కిరణ్ కుమార్ ఉ కే ధనలక్ష్మి గిర్దవార్లు, కే గంగరాజు జిపిఓ, ఆలం మానస సర్పంచ్, కాక వెంకన్న మాజి సర్పంచ్, లైసెన్స్ సర్వేయర్లు,రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలకు నిపుణుల మార్గదర్శకత్వం

● ములుగులో విజయవంతంగా ముగిసిన ఇన్నోవేషన్ పంచాయతీ
● జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 12ములుగు : గురువారం ములుగు జిల్లాలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టి జి ఐ ని) ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమానికి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఆవిష్కర్తలు, యువత, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు తమ సృజనాత్మక ఆలోచనలకు ఆచరణ రూపం కల్పించేందుకు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ అందిస్తున్న అవకాశాలను వినియో గించుకోవాలని సూచించారు.ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన ఆవిష్కర్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 40 మందికి నిపుణులు ముఖాముఖి మార్గదర్శకత్వం అందించారు.
రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలను కలుపుతూ తొమ్మిది విడతల్లో నిర్వహించిన ఇన్నోవేషన్ పంచాయతీ ద్వారా 800కు పైగా ముఖాముఖి సంప్రదింపులు నిర్వహించడంతో పాటు 70 మందికి పైగా స్థానిక మెంటార్లను గుర్తించి అనుసంధానం చేశారు. ములుగులో నిర్వహించిన తొమ్మిదో విడతతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ హెడ్ ఆఫ్ ఇన్నోవేషన్స్ సోహెల్ ఖాన్, గ్రాస్రూట్ ఇన్నోవేషన్స్ విభాగం లీడ్ రమేష్ గౌడ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రావులపల్లి చంద్రన్న కూతురు ఫంక్షన్ లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 12 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చంద్రన్న కూతురు ఫంక్షన్లో పాల్గొన్న వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, కార్యక్రమానికి హాజరు అయ్యారు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్, రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్, స్థానిక సర్పంచ్ మదుగు రామేశ్వర్, మార్కెట్ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,పట్లూర్ మాజీ ఎంపిటిసి సురేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్, కల్ కూడా ప్రభాకర్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ గౌస్, అబ్రహం, నరసింహులు యాదవ్, దివాకర్, ప్రభు, రాచన్న, లడ్డు, ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఫంక్షన్లో పాల్గొన్నట్లు తెలిపారు

జిల్లాస్థాయి యువజన సాంస్కృతిక పోటీలు

● జిల్లా యువజన, క్రీడ శాఖ అధికారి దామోదర్ రెడ్డి

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, నవంబరు 12: భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 30వ జాతీయ యువజన ఉత్సవం, వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్--2027లో భాగంగా జిల్లాస్థాయి సాంస్కృతిక పోటీలు ఈ నెల 15న నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతిభావంతులైన యువతను గుర్తించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు అంతాయిపల్లిలోని ఐడీఓసీ కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. 15 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు అర్హులని పేర్కొన్నారు.జానపద నృత్యం, జానపద గీతం, చిత్రలేఖనం, కవితా రచన, స్కిట్ నాటక్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట.. జిల్లాలో 8,209 మందికి కొత్త పెన్షన్లు

● మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



వేములవాడ ప్రజాబలం ప్రతినిధి నవంబర్ : -12 అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సం క్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగు తోందని తెలిపారు.వేములవాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వేములవాడ నియోజకవర్గ స్థాయి చేయూత నూ తన పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జయ జయహే తెలంగాణ గీతంతో కార్యక్రమం ప్రారంభం కాగా, అనంతరం నూతనంగా పెన్షన్లు మం జూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అంద జేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిరోజూ సుమారు 18 గంటల పాటు శ్రమిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 19వ తేదీ నుంచి నూతనంగా మంజూరైన పెన్షన్ల నగదును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో కొత్తగా 8,209 పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఇప్పటికే జిల్లాలో 1,13,264 మందికి పెన్షన్లు అందుతున్నాయని, తాజా గా మంజూరైన వాటితో కలిపి మొత్తం 1,21,473 మందికి ప్రతి నెలా పెన్షన్లు అందనున్నాయని తెలిపారు. ఇందుకోసం ప్రభు త్వం నెలకు సుమారు రూ.25.97 కోట్లను ఖర్చు చేయనుందని వివరించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని చెప్పారు. ఒకవైపు సంక్షేమ పథకాలతో పేదలకు అండగా నిలుస్తూనే, మరోవైపు మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.అర్హుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాం: కలెక్టర్ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా బాధితులు, గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితుల నుంచి పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేయించి అర్హులను ఎంపిక చేసినట్లు వివరించారు.ఈ నెల 18వ తేదీ వరకు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తామని, 19వ తేదీ నుంచి వారి బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ నగదు జమ అవుతుందని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వారి పేరిట ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపడుతున్నామని, మహిళా సంఘాలకు పాఠశాల విద్యార్థుల యూనిఫాంల కుట్టే బాధ్యతలు అప్పగించామని చెప్పారు. వయోవృద్ధుల సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చిందని, అది త్వరలో అమల్లోకి రానుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలుకల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్లు వకులాభరణం శ్రీనివాస్, బొమ్మెన భాస్కర్, ఏగోలపు శ్రీనివాస్, గసికంటి ప్రభాకర్, పిల్లి కనకయ్య, ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.



భూముల రీ సర్వేలో వేగం పెంచాలి

● రెవెన్యూ, వ్యవసాయ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సంయుక్తంగా ప్రక్రియను పూర్తి చేయాలి
● రైతులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలి
● రైతుల సమక్షంలో పూర్తి చేసి .. వారి సంతకం తీసుకోవాలి
● జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
● భూముల రీ సర్వేపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, వ్యవసాయ శాఖ, నీటి పారుదల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష



రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ -12 (ప్రజాబలం ప్రతినిధి):భూముల రీ సర్వేలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.భూముల రీ సర్వేపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, వ్యవసాయ శాఖ, నీటి పారుదల శాఖ తదితర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూముల రీ సర్వే ప్రక్రియ మొదలుపెట్టిందని తెలిపారు. మొదటి విడతలో చేపట్టిన 70 గ్రామాల్లో ప్రక్రియ ఈ నెల 30వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. భూముల రీ సర్వే కోసం కావాల్సిన రోవర్ యంత్రాలు త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు.రెవెన్యూ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు ఏ ఏ గ్రామాల్లో సర్వే చేయనున్నారు? సర్వే నెంబర్లు వివరాలు? తేదీల వివరాలు వ్యవసాయ శాఖ అధికారులకు ముందస్తుగా ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, జీపీఓలు, పంచాయతీ కార్యదర్శులు సర్వే చేపట్టనున్న గ్రామాల్లో రైతులు, పట్టాదారులకు సర్వే పై సమాచారం పక్కాగా చేరవేయాలని స్పష్టం చేశారు.భూముల రీ సర్వే రైతుల సమక్షంలో చేయాలని, సర్వే పూర్తయిన తర్వాత రైతుల సంతకం తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్లు తమ మండలంలో కొనసాగుతున్న సర్వే ను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు సర్వే ప్రక్రియ కొనసాగాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు రోజు 60 నుంచి 100 ఎకరాల వరకు సర్వే చేయాలని తెలిపారు. ప్రతి రోజు సర్వే పూర్తి అయిన తర్వాత వాటికి సంబంధించిన రికార్డు పని చేసుకోవాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సర్వే ప్రక్రియ తహసీల్దార్ పర్యవేక్షణలో కొనసాగాలని, ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు. భూముల రీ సర్వే పై రైతులు అవగాహన పెంచుకోవాలని, సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

గిగ్ వర్కర్లతో కలిసి భోజనం చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి
జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి) హైదరాబాద్ : కొండాపూర్‌లోని రాజరాజేశ్వరి నగర్‌లో గిగ్ వర్కర్ల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ఖ్ల్గ్ హౌస్ ను మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సందర్శించారు..ఆదిత్య, నిరంజన్ ఆధ్వర్యంలో ప్రారంభించినఈ కేంద్రం హైదరాబాద్‌లోనే తొలి బ్రాంచ్‌గా నిలిచింది. స్విగ్గీ, జొమాటో, ఫస్ట్ క్లబ్, జుపిటో, బ్లాంకెట్ తదితర సంస్థల్లో పనిచేస్తున్న డెలివరీ భాగస్వాముల కోసం ప్రత్యేకంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి గారు, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఖ్ల్గ్ నిర్వాహకులతో కలిసి గిగ్ వర్కర్లతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారితో కలిసి భోజనం చేశారు..డెలివరీ సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి, వారి రోజువారీ అవసరాలను తీర్చుకోవడానికి ఈ కేంద్రంలో ప్రత్యేక సదుపాయాలు కల్పించారు. మొబైల్ ఛార్జింగ్ పాయింట్లు, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు, వినోదం కోసం ఆటలు, అత్యవసర వైద్య సేవలు, నగదు బదిలీ సదుపాయాలతో పాటు వారానికి కేవలం రూ.99 చెల్లించి అపరిమిత భోజనం పొందే సదుపాయాన్ని





కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు..నిరంతరం ప్రజలకు సేవలందించే గిగ్ వర్కర్ల సంక్షేమం, సౌకర్యాల కోసం ఇలాంటి కేంద్రాల ఏర్పాటు అభినందనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు..

గంజాయి విక్రయానికి యత్నించిన ఇద్దరు అరెస్ట్

- వైన్ షాపుల్లో వరుస దొంగతనాల గుట్టురట్టు..
- 72 మద్యం సీసాలు స్వాధీనం
- ఇన్స్పెక్టర్ వీరప్రసాద్



వేములవాడ ప్రజాబలం ప్రతినిధి నవంబర్: -12 గంజాయి విక్రయించేందుకు యత్నించిన ఇద్దరు నిందితులను వేములవాడ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పలు జిల్లాల్లోని వైన్ షాపుల్లో జరిగిన దొం గతనాల వ్యవహారం వెలుగులోకి రావడంతో పోలీసులు కీలక పురోగతి సాధించారు. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెక్కపల్లి రోడ్డులో, పెద్దమ్మ గుడి సమీపంలో గంజాయి విక్రయాలు జరుగు తున్నాయన్న విశ్వసనీయ సమాచారం మేరకు టౌన్ ఎస్సై ఎస్. ప్రేమానందం తన సిబ్బందితో కలిసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభ్యమైంది.పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులను మహబూబాబాద్ జిల్లాకు చెందిన బానోత్ సురేష్ (33), జగిత్యాల జిల్లాకు చెందిన రాంపెల్లి మహేందర్ (28)గా గుర్తించారు.నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు:- 160 గ్రాముల గంజాయి- హోండా డియో స్కూటీ - రెండు వివో మొబైల్ ఫోన్లు రూ.400 నగదును స్వాధీన్పరుచుకున్నారు. నిందితులను విచారించగా వేములవాడ, కరీంనగర్, సిద్ధిపేట, భువనగిరి, కాజీపేట ప్రాంతాల్లోని పలు వైన్ షాపుల్లో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. ముఖ్యంగా కరీంనగర్లోని విఘ్నేశ్వర వైన్స్లో జరిగిన దొంగతనానికి సంబంధించిన 72 మద్యం సీసాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టౌన్ ఎస్సై ఎస్. ప్రేమానందం, పోలీస్ కానిస్టేబుళ్లు ఇమ్రాన్, నరేందర్తో పాటు సహకరించిన ఇతర సిబ్బందిని వేములవాడ పోలీస్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ మాట్లాడుతూ.. నేరాల నియంత్రణకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని, గంజాయి విక్రయాలు, దొంగతనాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భూముల పునఃసర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, నవంబరు 12: మేడ్చల్ మండలం గోసాయిగూడ గ్రామంలో జరుగుతున్న భూముల పునఃసర్వే పనులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే ప్రక్రియ కొనసాగుతున్న తీరును, భూముల హద్దుల గుర్తింపు, రికార్డుల నమోదు వివరా లను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పునఃసర్వే పనులను పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని అధికారులకు, సర్వే బృం దానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చ ల్ తహసీల్దార్ భూపాల్, గ్రామ పరిపాలనా అధికారి, సర్వే బృందం సభ్యులు పాల్గొన్నారు.


హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు భూముల వేలం.. స్థానికుల అభ్యంతరం



హైదరాబాద్, నవంబర్ 12: పేద ప్రజలకు గృహవసతి కల్పించాలనే ఉద్దేశంతో రైతుల నుంచి సేకరించిన భూ ముల్లో.. మిగిలిన భూమ ులను తెలంగాణ హౌసింగ్ బోర్డు వేలం వేస్తోంది. కాగా.. ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూమిని ఎలా వేలం వేస్తారంటూ స్థానికులు, బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో భూముల వేలాన్ని భారీ పోలీస్ బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నారు. కాగా.. ఈ వేలంపాట ఈ రోజు (గురువారం) రాత్రి వరకు కొనసాగనున్నట్లు అధికారులు వెల్లడించారు.కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని భూములను తెలంగాణ హౌసింగ్ బోర్డు వేలం వేస్తోంది. ఇప్పటికి 12 ఫ్లాట్లు వేలం కాగా.. రాత్రి వరకు వేలంపాట కొనసాగుతుందని అధికారులు తెలిపారు. హైకోర్టు ఆదేశాలతో 15వ ఫేజ్‌లో 2,696 గజాల భూమి మినహాయించి అన్ని భూములను వేలంపాట ద్వారా విక్రయిస్తున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. కాగా.. హుడా లేఅవుట్ లేకుండానే భూముల విక్రయాలను నిర్వహిస్తున్నారని.. ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములను ఎలా వేలం వేస్తారని బీఆర్ఎస్, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో వేలంపాటను భారీ బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నారు.

'హైడ్రా కమిషనర్, మేడ్చల్ కలెక్టర్‌లు కోర్టుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోండి'

హైదరాబాద్:అధికారిక విధుల్లో తీరిక లేకుండా పని చేస్తున్నాననే నెపంతో కోర్టు ధిక్కరణ కేసుల్లో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరడం సరికాదని హైకోర్టు వెల్లడించింది. కోర్టు ధిక్కరణ పిటిషన్‌కు సంబంధించిన అంశాలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేసింది. వేర్వేరు కేసుల్లో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరిలను వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని డీజీపీ, పోలీస్ కమిషనర్లకు హైకోర్టు బుధవా రం ఆదేశాలు జారీ చేసింది.అధికారులు వ్యక్తిగ తంగా హాజరు కావాలిరంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ గ్రామ సర్వే నెం.626/2ఏఏలో భూమి స్వాధీనానికి సంబంధించి ఈ నెల 11న హైడ్రా కమిషనర్ రంగనాథ్, తహసీల్దార్ అమరలింగం వ్యక్తిగతంగా హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అధికారులు మినహాయింపు కోరడంపై న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు.కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా భూమిని స్వాధీనం చేసుకోవడంపై



తాజమలుద్దీన్ అలియాస్ మొయినుద్దీన్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. నిషేధిత జాబితా నుంచి భూమిని తొలగించాల ంటూ పిటిషనర్ దాఖలు చేసిన దరఖాస్తు పెండింగ్‌లో ఉండగానే భూమిని స్వాధీనం చేసుకోవడంపై అధికారి వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించినప్పటికీ మినహాయింపు కోరడాన్ని న్యాయమూర్తి తప్పుపట్టారు. మినహాయిం పు ఇవ్వాలని విజ్ఞప్తిఎల్‌నినో తీవ్ర ప్రభావం కారణంగా విచ్ఛ లవిడిగా బోర్లు వేస్తున్నారని, బోర్‌హోల్స్‌ను పరిశీలించి వాటిపై చర్యలు తీసుకో వడంలో నిమగ్నమై ఉన్నం దున హాజరు నుంచి మిన హాయింపు ఇవ్వాలని హైడ్రా కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అయితే రంగనాథ్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి తిరస్కరిం చారు. ఈ నెల 17న కమిషనర్ రంగనాథ్ వ్యక్తిగతంగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. మల్కాజిగిరి కలెక్టర్‌ను ఆదేశించినాబాచుపల్లి భూములకు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో 2025లో కోడూరు అర్జునరావు దాఖలు చేసిన ధిక్కార పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తెలంగాణ భూ సంస్కరణల చట్టం కింద పిటిషనర్?కు సంబంధించిన భూమిని స్వాధీనం చేసుకోవడంపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని మేడ్చల్ కలెక్టర్‌ను ఆదేశించినా ఆయన హాజరు కాలేదు.కలెక్టర్ ఎన్నికల అధికారిగా, ప్రత్యేక సమగ్ర సవరణ (సర్?) కార్యక్రమంలో తీరిక లేకుండా ఉన్నందున హాజరు కాలేకపోతున్నానని మినహాయింపు కోరడంఅర్జునరావు దాఖలు చేసిన ధిక్కార పిటిషన్‌ను జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. తెలంగాణ భూ సంస్కరణల చట్టం కింద పిటిషనర్?కు సంబంధించిన భూమిని పై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. అధికారిక విధులతో బిజీగా ఉన్నారన్న కారణం, వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వడానికి సరిపోదని అన్నారు. ఆయనకు ఇప్పటికే రెండుసార్లు మినహాయింపు ఇచ్చారన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కలెక్టర్ అభ్యర్థనను తిరస్కరించారు. కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణను ఈ నెల 25కు వాయిదా వేశారు. ఆరోజు కలెక్టర్ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు.

'ఈ క్రైమ్ ఎవరు చేసి ఉంటారో కొంచెం చెప్పు' - 'పోలీస్ జీపీటీ' వచ్చేస్తోంది!

హైదరాబాద్ : సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో ముందుంటున్న తెలంగాణ పోలీసులు మరో ఆధునిక సాంకేతికతను తమ శరనిధిలో చేర్చుకున్నారు. అదే 'పోలీస్ జీపీటీ - ఆఫ్‌లైన్ ఏఐ ఇన్వెస్టిగేషన్ అసిస్టెంట్ ఫర్ పోలీస్ ఆఫీసర్స్'. 'చాట్ జీపీటీ' గురించి విన్నాం కానీ, ఈ పోలీస్ జీపీటీ ఏంటి? అని అనుకుంటున్నారా? ఇదే ఇప్పుడు నేర పరిశోధనలో తెలంగాణ పోలీసులకు అత్యంత నమ్మకమైన నేస్తం కాబోతోంది.కచ్చితత్వానికి, ప్రామాణికతకు పెద్దపీట వేస్తూ క్షేత్రస్థాయిలో దర్యాప్తు అధికారులకు దారి చూపే మార్గదర్శిగా నిలవబోతోంది. నేరం జరిగిన అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దగ్గరి నుంచి దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో అభియోగపత్రం నమోదు చేయడం వరకు అన్నీ తానై అంతా దగ్గరుండి సలహాలు, సూచనలు ఇవ్వనుంది. 'ఆస్క్ ఏ క్వశ్చన్ - రీడ్ ఏ డాక్యుమెంట్ - చెక్ ది సోర్స్' అనేది దీని నినాదం. తెలంగాణ పోలీస్ శాఖలో దీన్ని మరో సాంకేతిక విప్లవం అని భావిస్తున్నారు.కచ్చితత్వంతో సమాచారం ఇచ్చేలాచాట్ జీపీటీ ఓపెన్ ఏఐ అనే సంస్థ అభివృద్ధి చేసిన కృత్రిమ మేధస్సుతో కూడిన సంభాషణాత్మక చాట్‌బాట్. వినియోగదారులు అడిగే ప్రశ్నలను సహజ భాషలో అర్థం చేసుకొని మనిషి మాట్లాడినట్లుగానే సమాధానం ఇచ్చే పరిజ్ఞానం దీని సొంతం. ఇదే పనిని ఇప్పుడు తెలంగాణ పోలీస్ శాఖ అంతర్గతంగా



అందుబాటులోకి తెచ్చుకున్న సరికొత్త చాట్‌బాట్ చేయబోతోంది.సాధారణంగా చాట్ జీపీటీ మనం అడిగిన సమాచారాన్ని అంతర్జాలంలో నుంచి వెతికి ఇస్తుంది. ఒకవేళ అంతర్జాలంలో తప్పుడు సమాచారం ఉంటే? చాట్ జీపీటీ దాన్నే అందిస్తుంది. పోలీస్ జీపీటీ మాత్రం అలా కాదు. నేర పరిశోధన గాడి తప్పకుండా ఉండేందుకు అత్యంత కచ్చితత్వంతో సమాచారం అందించేలా దాన్ని రూపొందించారు. క్షేత్రస్థాయిలో దర్యాప్తునకు ప్రధాన ఆధారంగా నిలుస్తున్న స్టేషన్ రైటర్లు, కానిస్టేబుళ్లు, ఎస్సైలు, సీఐల వరకు దీన్ని వినియోగించేలా రూపొందిస్తున్నారు.టీజీ స్పార్క్‌కు బాధ్యతలుప్రస్తుత పరిస్థితు లకు అనుగుణంగా దీని అవసరాన్ని గుర్తించిన డీజీపీ సీవీ ఆనంద్, ఆ బాధ్యతను టీజీ స్పార్క్‌కు అప్పగించారు. ఈ చాట్‌బాట్‌కు పోలీసింగ్ మాన్యువల్, ఎస్ఓపీలు, పోలీస్ శాఖ అంతర్గత సర్క్యులర్‌లతో పాటు బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్, బీఎస్ఏ చట్టాలను మాత్రమే ఇన్‌పుట్‌లుగా అందించారు. తద్వారా దర్యాప్తు అధికారులకు అవసరమైన సమాచారాన్ని కచ్చితత్వంతో ఈ నాలెడ్జ్ బేస్ నుంచే అందించేలా ఇది రూపొందింది. ఇలా చేయడం వల్ల పోలీస్ శాఖలోని అంతర్గత సమాచారం బయటకు రాకుండా ఉండనుంది.శిక్షల శాతం పెరగనుందా?నేర పరిశోధనను మరింత చురుకుగా, న్యాయస్థానాల్లో అభియోగాలను రుజువు చేయడం, తద్వారా శిక్షల శాతం పెంచేందుకు ఈ పరిజ్ఞానం దోహదపడుతుందని పోలీస్ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం శిక్షల శాతం 40లోపే ఉంటోంది.పనితీరు ఎలా ఉంటుందంటే? ఏదైనా సంఘటనపై నేర పరిశోధన గురించి పోలీస్ జీపీటీని అడిగితే ఎలాంటి 'ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని అనుసరించాలనే సమాచారం ఇస్తుంది. ఏదైనా ఫైల్‌ను అప్‌లోడ్ చేస్తే అందులోని ఫొటోలను, టెక్స్ట్?ను స్కాన్ చేసి అన్వేషిం చదగిన అంశంగా మార్చుతుంది. తాను ఇచ్చిన ప్రతి సమాధా నానికి ఏ డాక్యుమెంట్ ఆధారంగా నిలిచిందో చూపిస్తుంది.

ఖాజాగూడ భూదోపిడీలో పెద్దల హస్తం.. రక్షించాల్సిన సర్కారే భక్షిస్తున్న వైనం



హైదరాబాద్: శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని సర్వేనంబర్ 20/1లోని 3.17 ఎకరాల భూదోపిడీ వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉన్నదని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. వెయ్యికోట్ల విలువైన బీసీ స్టడీసర్కిల్ స్థలాన్ని సస్‌ఇన్‌ఫ్రాకు కట్టబెట్టి రేవంత్ ప్రభుత్వం చారిత్రక ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బుధవారం బీఆర్ఎస్ నేత కురువ విజయ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ 2020 జనవరి 13న రాసిన లేఖలో సాస్ సంస్థ అనధికారికంగా ఆక్రమించిందనే కారణంతో 1.93 కోట్ల జరిమానా విధించి ఖాళీ చేయించారని గుర్తుచేశారు. నారాయణరెడ్డి కలెక్టర్‌గా ఉన్నప్పుడూ 2025 నవంబర్ 1న 22-ఏలో చేర్చారని చెప్పారు. కానీ ప్రభుత్వ పెద్దల అండతో ట్రైటిల్ వెరిఫికేషన్ లేకుండా హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హైడ్రా పరిధిలో అనుమతులిచ్చి, హైరైజ్డ్ భవన నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. ఈ భూ దోపిడీపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి.. సీఎస్, సీసీఎల్ఏ, హైడ్రాకు లేఖలు రాసినా ప్రభుత్వంలో చీమ కుట్టినట్యినా లేకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

లిడ్‌క్యాప్ భూముల స్వాహాగచ్చిబౌలి మలం చెరువు ఎదురుగా, దుర్గం చెరువు వెనుక ఉన్న లిడ్‌క్యాప్ (టీజీ లిప్‌కో)కు చెందిన ఆరెకరాల పైచిలుకు 6 వేల కోట్ల విలువైన భూమిని అపర్ణ, వంశీరామ్ బిల్డర్స్‌కు కట్టబెట్టారని దాసోజు నిప్పులు చెరిగారు. ఏక్తా మాల్ పేరిట మొదట ఎకరం తీసుకొని, తర్వాత దాన్ని రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌గా మార్చడానికి మిగతా భూమిని కూడా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారని దుయ్యబట్టారు.

అక్రమాస్తుల కేసులో డీఎస్పీ భీమ్ రెడ్డికి షాక్.. బినామీ ఆస్తుల అటాచ్



హైదరాబాద్, : నగరంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సస్పెన్షన్‌లో ఉన్న డీఎస్పీ సంకిరెడ్డి భీమ్ రెడ్డికి ఆదాయపు పన్ను శాఖ అధికారులు షాక్ ఇచ్చారు. ఆయనకు చెందినవిగా భావిస్తున్న బినామీ ఆస్తులపై కీలక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సుమారు రూ.59.4 లక్షల విలువైన ఆస్తులను అధికారులు అటాచ్ చేశారు.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలోని ముత్తంగి బృందావన్ గార్డెన్స్‌లో 200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న రెండు ఇళ్లను గుర్తించి జప్తు చేశారు. రికార్డుల్లో ఒక్కో ఇంటి విలువ రూ.14.2 లక్షలుగా నమోదైనట్లు అధికారులు గుర్తించారు. ఈ ఇళ్లను జీపీఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ జి.కల్యాణ్ బాబు 2023 జూలైలో ఇంద్రకిరణ్‌కు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు ఐటీ విచారణలో వెల్లడైంది. అనంతరం ఎలాంటి నగదు చెల్లింపులు జరగకుండానే ఇళ్లను ఇంద్రకిరణ్ పేరుతో బదిలీ చేసినట్లు అధికారులు ఆధారాలు సేకరించారు. ఇంద్రకిరణ్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ ఆస్తుల వెనుక అసలు లబ్ధిదారుడు డీఎస్పీ భీమ్ రెడ్డేనని అధికారులు గుర్తించినట్లు సమాచారం.

ఇందిరమ్మ ఇళ్లలో కొత్త ట్రెండ్ - ఇల్లు కట్టడానికి కేవలం 20 రోజులే!

హైదరాబాద్ : ఇంటిని నిర్మించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. కాల్జన్ ఫౌండర్ టెక్నాలజీ సహాయంతో కేవలం 15 నుంచి 20 రోజుల్లోనే ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా ఈ మోడల్ ఇంటిని రూపొందిం చారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. కాల్జన్ సంస్థ ఆధు నిక సాంకేతిక పరిజ్ఞానంతో అదే రూ.5 లక్షలతోనే ఇంటిని నిర్మించి ఇస్తుందని పేర్కొన్నా రు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారు లు ఈ మోడల్ ఇంటిని పరిశీలి



ంచాలని కోరారు. ఈ టెక్నాలజీ వినియోగాన్ని పరిశీలన చేయాలని సూచించారు కాల్జన్, రాపిడ్ కాన్ అనే సంస్థలు సొంత టెక్నాలజీతో ఆధునిక పద్ధతిలో రంగా రెడ్డిలోని షాబాద్?లో మోడల్ ఇందిరమ్మ ఇంటిని నిర్మించడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరికంతో ఇబ్బందులు పడుతున్న కుటుం బాలకు ఇల్లు అందించాలని ఆకాంక్షిస్తున్నాయి - కాలె యాదయ్య, చేవెళ్ల ఎమ్మెల్యే15 నుంచి 20 ఏళ్లు గ్యారెంటీఆధునిక స్టీల్ ఇన్‌ఫ్లుయెన్స్ ఫామ్‌వర్క్ టెక్నాలజీని ఉపయోగించి, ఇందిరమ్మ ఇళ్ల నమూనాలో తమ సంస్థ ఇళ్లను నిర్మిస్తుందని కాల్జన్? యజమాని కార్తీక్ తెలిపారు. ఒక్కో ఇంటిని రూ.5 లక్షల వ్యయంతో 15 నుంచి 20 రోజుల్లో పూర్తి చేసి అందిస్తామన్నారు. నిర్మాణంలో ప్రత్యేక ఉత్పత్తులతోపాటు మోనోలిథిక్ కాంక్రీట్ విధానాన్ని ఉపయోగిస్తున్నట్లు వివరించారు.

ఏపీలో రెండో దశ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ఎస్ఈసీ సిద్ధం



అమరావతి, నవంబరు 12 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండో దశ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఏపీ ఎన్నికల సంఘం సిద్ధమైంది. మొత్తం 23 స్థానిక సంస్థలకు రెండో దశలో ఎన్నికలు జరగనున్నాయి. 4 మున్సిపల్ కార్పొరేషన్లు, 19 మున్సిపాలిటీలు/నగర పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మొత్తం 1009 వార్డులు.. కార్పొరేషన్లు- 260, మున్సిపాలిటీల్లోని - 749 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య - 24,98,152.. రెండోదశలో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. మహిళా ఓటర్లు - 12,92,989 మంది కాగా, పురుష ఓటర్లు - 12,04,753 మంది ఉన్నారు. పోలింగ్ కోసం మొత్తం - 2,801 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.4 మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ స్థానాల రిజర్వేషన్లు ఎస్ఈసీ ఖరారు చేశారు. మంగళగిరి-తాడేపల్లి మేయర్ స్థానం ఎస్టీ(జనరల్)కు, రాజమహేంద్రవరం ఎస్సీ (జనరల్)కు కేటాయించారు. కాకినాడ మేయర్ స్థానం బీసీ (మహిళ)కు, శ్రీకాకుళం మహిళ (జనరల్)కు రిజర్వ్ చేశారు.

సాగర తీరాన పెట్టుబడుల పండుగ - ప్రారంభమైన సీఐఐ సదస్సు

విశాఖ:విశాఖలో సీఐఐ పెట్టుబడుల సదస్సు ఘనంగా ప్రారంభమయ్యింది. కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఐటీశాఖ మంత్రి లోకేశ్ సదస్సును ప్రారంభించారు. వివిధ దేశాల ప్రతినిధులు పెద్ద ఎత్తున సదస్సుకు హాజరయ్యారు.ప్రత్యేక మ్యాప్?: సాగర తీరాన పెట్టుబడుల పండుగ మొదలైంది. 12 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఎంఓయూలు చేసుకోను న్నారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి పీయూష్‌గోయల్ వచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ గోయల్‌కు స్వాగతం పలికారు. అనంతరం గోయల్‌తోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఐటీశాఖ మంత్రి లోకేశ్ సదస్సు జరుగుతున్న ప్రాంగణమంతా కలియతిరిగారు. సదస్సులో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. ఏర్పాట్లను కేంద్ర మంత్రి గోయల్ మెచ్చుకున్నారు. పెట్టబడిదారులకు రాష్ట్రంలోని



అనుకూలతలు, ఉన్న సౌకర్యాలను వివరించేలా ఆంధ్రప్రదేశ్ మ్యాప్‌ను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.మ్యాప్‌ను గోయల్‌కు చూపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ జిల్లాల్లో ఇప్పటికే ఏర్పాటైన పరిశ్రమలు, గతంలో కుదుర్చుకున్న ఒప్పందాల్లో ఎంతమేర గ్రౌండ్ అయ్యాయనే వివరాలను అంకెలతో సహా వివరించారు. అనంతరం ఏపీ పెవిలియన్, ఎంఎస్ఎంఈ పెవిలియన్లను ప్రముఖులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిటల్ స్క్రీన్లపై రాష్ట్రంలో పంటల సాగు, పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను కేంద్ర మంత్రికి మంత్రి లోకేశ్ వివరించారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రగతి, స్వర్ణాంధ్ర విజన్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల అభివృద్ధి తదితర అంశాలను చంద్రబాబు మ్యాప్ ద్వారా వివరించారు.అరకు కాఫీ అదరహో : ఆ తర్వాత అంతర్జాతీయంగా ప్రాముఖ్యం పొందిన అరకు కాఫీని నేతలు ఆస్వాదించారు. అరకు కాఫీ టేస్ట్ అదరహో అని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మెచ్చుకున్నారు. పక్కనే ఉన్న పవన్‌కల్యాణ్, లోకేశ్ కూడా అరకు కాఫీ తయారీ వివరాలను గోయల్‌కు వివరించారు. ఆ పక్కనే ఉన్న నేతన్నల కలంకారీ ప్రదర్శనను సందర్శించిన నేతలు కుంచె చేతపట్టి రంగులద్దారు. కళాకారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు థింసా, తప్పెటగుళ్లు, గరగ నృత్యాలు, డప్పు కళాకారుల ప్రదర్శనలు అతిథులను ఆకట్టుకున్నాయి. కళాకారుల వద్దకు వెళ్లి వారితో ఫొటోలు దిగిన చంద్రబాబు, పవన్, పీయూష్ గోయల్ ఆ తర్వాత డోలు వాయించారు. అనంతరం ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులను కూడా అభినందించారు.విశాఖ సీఐఐ సదస్సు వేదికగా పెట్టుబడుల ఆకర్షణకు మంత్రి నారా లోకేశ్? చేస్తున్న ప్రయత్నాలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు హాజరైన పవన్ కల్యాణ్‌తో మంత్రి లోకేశ్? మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్న సంస్థలు, ఇన్వెస్టర్ల వివరాలను పవన్‌కు వివరించారు. పెట్టుబడుల రాక కోసం లోకేశ్? చేస్తున్న చొరవను పవన్ కల్యాణ్ ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే ఒరవడిని కొనసాగించాలని ఆకాంక్షించారు.

తెలుగు భాష అమలుపై నివేదిక దాఖలులో నిర్లక్ష్యం - అధికారులపై హైకోర్టు అసంతృప్తి

అమరావతి:ప్రభుత్వ పాలనలో తెలుగు భాష అమలు, తెలుగులో ఉత్తర్వుల జారీ కోసం తీసుకున్న చర్యలపై 'స్థాయి నివేదిక' దాఖలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. స్థాయీ నివేదిక దాఖలు చేయాలని జులై 14న ఉత్తర్వులిచ్చామని తెలిపింది. కారణాలేమిటో చెప్పకుండా అధికారులు అదనపు సమయం కోరడాన్ని ఆక్షేపించింది. సంబంధిత శాఖల కార్యాలయాలు ఏపీలోనే కదా ఉంది అని చురకలంటించింది.స్థాయీ నివేదిక దాఖలులో జాప్యంపై వివరణ ఇవ్వాలని, తెలుగు అమలు కోసం తీసుకున్న చర్యల పురోగతిని వివరిస్తూ అఫిడవిట్లు వేయాలని సాధారణ పరిపాలనశా ఖ, యువజన సేవలు, పర్యాటక, సాంస్కృతి కశాఖ ముఖ్య కార్యదర్శులను ఆదేశించింది. విచారణను



వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఈమేరకు ఉత్తర్వులిచ్చింది. ఏపీ అధికార భాషా చట్టం-1966 నిబంధనలు, పాలన భాషగా తెలుగును తీసుకొచ్చే విషయంలో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను అమలు చేసేలా ఆదేశాలు జారీచేయాలంటూ డాక్టర్ అమలు చేయాలని, లఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు, ప్రభుతఉత్తర్వులు(జీవో) తెలుగులో జారీచేసే లా ఆదేశించాలని అభ్యర్థించారు. 87శాతం ప్రజలకు అర్థం కాని ఆంగ్ల భాషలో జీవోలు, ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జులై 14న ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన ధర్మాసనం ప్రభుత్వ పాలనలో తెలుగు భాష అమలు కోసం తీసుకున్న చర్యలేమిటో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. స్థాయీ నివేదిక దాఖలు చేయాలని స్పష్టం చేసింది. గురువారం ఈ వ్యాజ్యం హైకోర్టులో విచారణకు రాగా, పిటిషనర్ తరఫున న్యాయవాది కారుమంచి ఇంద్రనీల్‌బాబు వాదనలు వినిపించారు. గత ఆదేశాల మేరకు అధికారులు స్టేటస్ రిపోర్టు దాఖలు చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు దాఖలు చేయలేదని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం తరఫున ఏజీపీ స్పందిస్తూ స్థాయీ నివేదిక దాఖలుకు మరికొంత సమయం కావాలని కోరారు. కారణాలు చెప్పకుండా సమయం కోరడంపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది.

ఏపీ మద్యం స్కాం.. A2 వాసుదేవరెడ్డి బినామీ ఆస్తుల గుట్టు విప్పుతున్న ఐటీ

హైదరాబాద్, నవంబరు 12 : ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో బినామీ ఆస్తులపై ఐటీ అధికా రులు (గురువారం) ముమ్మరంగా విచారణ చేపట్టారు. ఈ క్రమంలోనే ఏ2 వాసుదేవరెడ్డి బినామీ ఆస్తుల గుట్టు విప్పుతున్నారు. లిక్కర్ స్కామ్ ద్వారా కొల్లగొట్టిన సొమ్మును తన బావమరిది నరసింహారెడ్డి పేరు మీద పలు ఆస్తులను కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్ తుక్కుగూడా సమీపంలోని మంఖాల్ గ్రామంలో



కోట్ల విలువైన విల్లాతో పాటు ఈ బినామీ లావాదేవీకి సంబంధించి బ్యాంకు అకౌంట్స్‌లో ఉన్న రూ.3.5 కోట్లను ఐటీ అధికారులు జప్తు చేశారు.ఏపీ లిక్కర్ సరఫరా ఆర్డర్లు ఇచ్చినందుకు వాసుదేవరెడ్డికి లంచంగా చెల్లించాల్సిన సొమ్మును సెల్స్ ప్రమోషన్ కమీషన్ ముసుగులో ఆయా సంస్థల నుంచి ఎచీ= గ్లోబల్ ఖాతాల్లోకి జమ అయినట్లు ఐటీ అధికారులు గుర్తించారు. డేటా ఎవాల్వ్ అనే సంస్థ నుంచి విజయనరసింహారెడ్డికి చెందిన 2 సంస్థలకు వడ్డీలేని రుణాలను మళ్లించినట్లుగా అధికారుల దర్యాప్తులో తేలింది. రూ.6 కోట్లు వడ్డీ లేని, తిరిగి చెల్లించాల్సిన అవసరం లేని రుణాలు కూడా.. ఇదంతా మద్యం లంచాల సొమ్ముగానే అతనికి వచ్చినట్లుగా గుర్తించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి మిల్క్ చిల్లింగ్ పాయింట్ సంస్థలో విజయ నరసింహారెడ్డి రూ.8.50 కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు ఐటీ అధికారుల దర్యాప్తులో తేలింది

జనసేన నేతల పేర్లతో ఏడు కోట్ల రూపాయల మోసం..!

గుంటూరు జిల్లా, నవంబర్ 12: మంగళగిరి జనసేన ఆఫీస్ పేరుతో ఏడు కోట్ల రూపాయల మోసం జరిగిందనే వ్యవహారం కలకలం రేపుతోంది. ఏలూరు, తణుకు ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. దాదాపుగా 20 మంది వద్ద నుంచి ఏడు కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై జనసేన నేతలు పోలీసులను ఆశ్రయించారు. ధరణి అనే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది.ఖ్యంగా జనసేన నేతలు కళ్యాణం శివ శ్రీనివాస్ (ఖఖ), కోట రుక్మిణి పేర్లతో ఉపయోగించి వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం. ఈ మోసాన్ని గుర్తించిన వెంటనే జనసేన నేతలు కేకే, కోటా



రుక్మిణి మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ పార్టీ కార్యాలయాన్ని, పార్టీ గుర్తును దుర్వినియోగం చేస్తూ.. తమ పేర్లతో అక్రమంగా వసూళ్లకు పాల్పడిన వ్యక్తిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితులు ఎంతమంది ఉన్నారు, ఎవరెవరి వద్ద ఎంత వసూలు చేశారనే దానిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. ప్రస్తుతం పరారీలో ఉన్న ధరణి కోసం ప్రత్యేక బృందం గాలిస్తున్నట్లు తెలుస్తోంది.

పెట్టుబడులకు ఏపీని కార్పొరేట్ హోంగా మార్చుకోండి

భోగాపురం :పెట్టుబడులకు ఏపీని కార్పొరేట్ హోంగా మార్చుకోవాలని పారిశ్రామిక దిగ్గజా లకు మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్ర పారిశ్రామిక అవకాశాలను వివరించారు. పెట్టుబడిదారులకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి తాను ఫోన్ కాల్ దూరంలో ఉంటానన్నారు. అవసరమైతే వారి సొంత టీమ్‌ల కంటే వేగంగా స్పంది స్తామని స్పష్టం చేశారు.ఏపీకి వెయ్యి కిలోమీ టర్లకు పైగా తీరప్రాంతం, పోర్టులు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం బలమని మంత్రి లోకేశ్ వివరించారు. విశాఖ ఐటీ సిటీగా ఎదుగుతోందని, గూగుల్ ఏఐ హబ్ వంటి భారీ ప్రాజెక్టులు రాబోతున్నాయని తెలిపారు. 2024 జూన్ నుంచి రూ.22.6 లక్షల కోట్ల పెట్టుబడుల హామీలు వచ్చాయని వెల్లడించారు. వీటిలో రూ.17.2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు అనుమతులు లభించాయని, రూ.5.9 లక్షల కోట్ల పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఏపీకి ప్రధాన కార్యాలయాలు : రేమండ్, ప్రీమియర్ ఎనర్జీస్ వంటి సంస్థల పెట్టుబడులను లోకేశ్ ఉదహరించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాలు నేరుగా అందేలా ఎస్క్రో విధానం తీసుకొస్తున్నామని తెలిపారు. త్వరలో



ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ చట్టం తీసుకురానున్నట్లు ప్రకటించారు. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ తమ పారిశ్రామిక విధానమని స్పష్టం చేశారు. పరిశ్రమలతోపాటు ప్రధాన కార్యాలయాలనూ ఏపీకి తరలించాలని ఆహ్వానించారు.మీకు మేము అండగా ఉంటాం : "ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడులకు ఇది అనుకూల సమయం. చిన్న కంపెనీలతో వచ్చినా, విస్తరణకు అపార అవకాశాలు ఉన్నాయి. మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఏమాత్రం వెనుకాదం. అనుమతుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా ఏర్పాట్లు. పెట్టుబడులకు వచ్చినవారికి వెంటనే అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సుస్థిర పాలన, మెరుగైన సేవ ఈ మూడే ప్రామాణికం. ఆంధ్రప్రదేశ్‌ను మీ సొంత ప్రాంతంగా భావించి పెట్టుబడులకు రండి. సమర్థ, స్థిరమైన నాయకత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న బలం. పెట్టుబడులు పెట్టండి, మీకు మేము అండగా ఉంటాం" అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు."అత్యధిక సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఓడరేవుల అభివృద్ధి ప్రాజెక్టులకు చాలా అవకాశాలు. పర్యాటక పరంగానూ అభివృద్ధికి చాలా అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రాభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నా. ఈ సదస్సు ద్వారా 12 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నాం. పెట్టుబడులతో పాటు రెండు లక్షల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. విశాఖ సమీపంలో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటు కాబోతోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్వయంగా పరిశీలించి పెట్టుబడులు పెట్టండి. అద్భుతమైన టూరిజం సర్క్యూట్‌లకు భారీ అవకాశాలు ఉన్నాయి."

మూడో జేఐఎస్‌సీ సమావేశం - సింగపూర్ ప్రతినిధులతో లోకేశ్ భేటీ

అమరావతి:రాజధాని అమరావతిలోని ఏపీసీఆర్డీఏ కార్యాలయంలో మంత్రి లోకేశ్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ అధికారుల బృందం సింగపూర్ ప్రతినిధులతో సమావేశం అయ్యారు. సింగపూర్-ఆంధ్రప్రదేశ్ జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టాండింగ్ కమిటీ మూడో సమావేశం జరిగింది. అమరావతిని ఆధునిక, సమగ్ర, సుస్థిర రాజధానిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రెండు ప్రభుత్వాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం అమలుపై చర్చించారు. ఇప్పటివరకు సాధించిన పురోగతి, భవిష్యత్తు కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. గత రెండు సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును సమీక్షించారు.విద్యాశాఖలో సామర్థ్యాల పెంపు: సింగపూర్ ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర విద్యాశాఖలో అమలు చేస్తున్న సామర్థ్యాల పెంపు కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని, ఈ సహకారాన్ని మరిన్ని రంగాలకు విస్తరించాలని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన ఆరుగురు మంత్రులు, 37 మంది ఉపాధ్యాయులకు



సింగపూర్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని లోకేశ్ తెలిపారు. విద్యాశాఖలో మార్గదర్శకత్వం, దిశానిర్దేశం, పరిపాలన అనే 3 ప్రధాన అంశాల ఆధారంగా అమలు చేయాలని సూచించారు.ప్రతి ఉపాధ్యాయుడికీ చేరాలి: రాష్ట్రంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని వేసవి సెలవుల్లో సింగపూర్‌కు పంపించి అంతర్జాతీయ స్థాయి బోధనా పద్ధతుల్లో శిక్షణ ఇప్పించాలని అధికారులకు సూచించారు. శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన ఉపాధ్యాయులు తమ అనుభవాన్ని, నేర్చుకున్న ఆధునిక బోధనా పద్ధతులను రాష్ట్రంలోని ఇతర ఉపాధ్యాయులతో పంచుకోవాల న్నారు. ఇందుకోసం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను వేదికగా ఉపయోగించుకోవాలని, సింగపూర్ శిక్షణ ఫలాలు రాష్ట్రంలోని ప్రతి ఉపాధ్యాయుడికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.6 నెలలకోసారి సమీక్షించాలి: అదేవిధంగా డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, రియల్ టైమ్ గవర్నెన్స్, సమీకృత డిజిటల్ వేదికల రూపకల్పన, కమాండ్ కంట్రోల్ సెంటర్ల నిర్వహణ, డేటా ఆధారిత నిర్ణయాల విషయంలో సింగపూర్ సహకారం తీసుకోవాలని ప్రతిపాదించారు. నైపుణ్యాభివృద్ధి, ప్రభుత్వ ఉద్యోగుల శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో రెండు ప్రభుత్వాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఇకపై కమిటీ ప్రతిపాదించిన కార్యక్రమాలు, నిర్ణయాల అమలు పురోగతిని ప్రతి 6 నెలలకోసారి సమీక్షించాలని లోకేశ్ అధికారులకు సూచించారు. కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించినట్లు అధికారులు మంత్రికి వివరించారు.

కాలేజీ యాజమాన్య వేధింపుల ఘటన.. ఆత్మహత్యాయత్నం చేసిన విద్యార్థినుల్లో ఒకరి మృతి!



చిత్తూరు, నవంబర్ 12: జిల్లాలోని ఓ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య వేధింపుల కారణంగా ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో ఓ విద్యార్థిని మృతి చెందగా.. మరో విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. దీంతో కళాశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా.. విద్యార్థి సంఘాలు రోడ్లపై నిరసనలకు దిగాయి.తిరుపతి జిల్లా శివారులోని ఓ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం వేధింపుల కారణంగా ఇద్దరు విద్యార్థినిలు నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఓ విద్యార్థిని మృతి చెందగా.. మరో విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారువిద్యార్థిని మరణించిందన్న విషయాన్ని కళాశాల యాజమాన్యం ఉద్దేశపూర్వకంగానే దాచిపెట్టిందని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్లపై భారీ ఎత్తున నిరసనకు దిగాయి. దీంతో చిత్తూరు- తిరుపతి జాతీయ రహదారిపై ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది.

ప్రజాబలం

శుక్రవారం, నవంబర్ 13, 2026

ఊరేగింపులో బరువు పెరిగే గరుత్మంతుడు- రాతి విగ్రహానికి చెమటలు పట్టే నాచ్చియార్ కోవెల్ కాలగరుడన్ అద్భుతం ఇదే!

దేవుడు ఎవరిని ఎలా అనుగ్రహిస్తాడో, ఎప్పుడు దర్శనభాగ్యం కలిగిస్తాడో, తనను చేరుకోవడానికి ఏ సాధనా మార్గాన్ని సూచిస్తాడో మన ఊహకు అందదు. ముఖ్యంగా కొన్ని క్షేత్రాల్లో భగవంతుని ఉనికి ఆశ్చర్యంతో పాటు ఒళ్లు గగుర్పాటుకు గురయ్యేలా చేస్తుంది. ఇలాంటి క్షేత్రాల్లో స్వామి ఉనికి అనుభవానికి వచ్చిన వారెందరో ఉన్నారు. శ్రీ మహా విష్ణువుకు ప్రియభక్తుడు గరుత్మంతుడు. గరుడ వాహన సేవ స్వామికి ఎంతో ప్రీతిపాత్రమైనది. తమిళనాట ఒక క్షేత్రంలో గరుడ వాహనంపై స్వామి ఊరేగే సమయంలో జరిగే అద్భుతాన్ని తెలుసుకుందాం.



నాచ్చియార్ కోవెల్

శ్రీ మహావిష్ణువు వాహనమైన గరుత్మంతుడు తమిళనాడులోని నాచ్చియార్ కోవెల్ అనే క్షేత్రంలో అదృశ్యరూపంలో సంచరిస్తున్నాడని కొందరు యోగులు స్పష్టం చేస్తున్నారు. 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ఒకటియైన తిరునాయూర్ అనే క్షేత్రంలో ఈ గరుత్మంతునికి సంబంధించిన ఒక అద్భుత విషయం బహుళ ప్రాచుర్యంలో ఉంది. ఎందరికో అనుభవంలోకి వచ్చిన ఈ అద్భుతం గురించిన పూర్తి వివరాలు తెలుసుకుందాం.

బరువు మారే గరుత్మంతుడు

తమిళనాడులోని కుంభకోణం పట్టణానికి దగ్గరలో వున్న తిరునాయూర్ అనే క్షేత్రంలో ఉత్సవమూర్తిగా ఉన్న గరుత్మంతుని విగ్రహం ఊరేగింపు సమయంలో బరువు పెరగడంతో పాటు, చమటలు పట్టడం కూడా జరుగుతుంది. ఎంతో మహిమాన్వితమైన ఈ క్షేత్రానికి నాచ్చియార్ కోవెల్ అనే పేరు కూడా ఉంది.

అదృశ్య రూపంలో విహరించే గరుత్మంతుడు

తిరునాయూర్ క్షేత్రంలో శ్రీమహావిష్ణువు వాహనమైన గరుత్మంతుడు అదృశ్యరూపంలో విహరిస్తుంటాడని చెబుతారు. ఏటా స్వామివారి ఊరేగింపు సమయంలో స్వామివారితో చర్చించి మరీ గరుత్మంతుడు బరువు పెరుగుతాడు, ఆయనకు చమటలు కూడా పట్టేస్తాయ్. ఇదెలా జరుగుతోంది అన్నది ఇప్పటికీ అంతుచిక్కని మిస్టరీగానే ఉండిపోయింది. అసలు రాతి విగ్రహానికి చమటలు ఎలా పడతాయో ఎవరికీ అర్థం కానీ దైవిక రహస్యం.

అమ్మవారితో కలిసి అయ్యవారి ఊరేగింపు

ఈ క్షేత్రంలో వెలసిన శ్రీ మహావిష్ణువుకి సంవత్సరానికి రెండు సార్లు ఊరేగింపు ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవంలో అమ్మవారు హంసవాహనం మీద ఊరేగింపుగా వెళుతుండగా, స్వామివారు గరుడ వాహనం మీద అమ్మవారి వెనక వెళుతుంటారు. స్వామి వారు ఈ సమయంలో ఒక చిక్కు పరిస్థితిలో పడతారు.అమ్మవారి కంటే ముందుకు కదలని గరుడుడుఅదేమిటంటే సహజంగా గరుడ వాహనం యొక్క వేగం హంస వాహనం కన్నా అధికం. కానీ గరుడ వాహనం వేగంగా వెళితే అమ్మవారు వెనక బడిపోతుందని గరుత్మంతుడు స్వామితో 'నేను అమ్మవారు ఎక్కిన హంస వాహనం కన్నా ముందుకి వెళ్లను' అని అంటాడు. స్వామివారు 'సరే' అనడంతో గరుత్మంతుడు వేగం తగ్గించడంలో భాగంగా తన బరువు పెంచడం వలన గరుడ వాహనం వేగాన్ని తగ్గించుకుని మెల్లగా కదులుతూ హంసవాహనం వెనకాలే వెళ్తుంది.

అంతకంతకూ బరువు పెరిగే గరుత్మంతుడు

ఇక్కడే ఒక విచిత్రం జరుగుతుంది. అదేంటంటే స్వామివారు అంతర ప్రాకారంలో గరుడ వాహనాన్ని అధిరోహించినప్పుడు అది తేలికగా ఉండి కేవలం నలుగురు మనుషులు మోయగలిగేలా ఉంటుంది. అలా ముందుకు వచ్చిన గరుడ వాహనం ఆ తరువాత ఉన్న 5 ప్రాకారాలను దాటి దేవాలయ సింహద్వారం దగ్గరకు వచ్చేసరికి దాని బరువు పెరుగుతుంది. 2 వ ప్రాకారాన్ని దాటుతున్న గరుడ వాహనాన్ని 8 మంది మోయాల్సి ఉంటుంది.ఊహకందని అద్భుత3వ ప్రాకారం దాటేటప్పుడు 16మంది మోయాల్సుంటుంది. 4వ ప్రాకారాన్ని దాటేటప్పుడు 32మంది మోయాల్సుంటుంది. 5 వ ప్రాకారాన్ని దాటే ముందు 64 మంది మోయాల్సి ఉంటుంది. 5 ప్రాకారాలు దాటి పుర వీధుల్లోకి వచ్చే సమయానికి గరుడ వాహనం బరువు విపరీతంగా పెరిగి 120 మంది మోయాల్సొస్తుంది. ఇది ఊహకందని అద్భుతం.

గరుత్మంతుని విగ్రహానికి చమటలు

ప్రధాన పురవీధుల్లోకి వచ్చే సరికి 16 మంది మోస్తున్న హంస వాహనం ముందు వెళుతుండగా, దాని వెనకాల 120 మంది మోస్తున్న స్వామి వారి గరుడ వాహనం నిదానంగా కదులుతూ ఉంటుంది. ఇంకొక విచిత్రం ఏంటంటే ఈ ఊరేగింపు జరుగుతున్న సమయంలో గరుత్మంతు ఉత్సవ విగ్రహంపైన చమటలు కనిపిస్తాయి. కాలగరుడన్ గరుత్మంతుడు ప్రారంభంలో తక్కువ బరువు ఉండి క్రమంగా పెంచుకుంటూ పోయే సరికి అతడికి చెమట పడుతుందని భక్తులు విశ్వసిస్తారు. ప్రత్యేకించి ఈ క్షేత్రంలో మాత్రం ఈ గరుత్మంతుని భక్తులు కాలగరుడన్ అని పిలుస్తారు. ఈ అద్భుత ఊరేగింపు దృశ్యం సంవత్సరానికి 2సార్లు జరుగుతుంది.

నవ నాగులను ఆభరణాలుగా ధరించే కాలగరుడన్మహాశక్తి వంతుడైన ఈ కాలగరుడన్ నవనాగుల్ని తన ఆభరణాలుగా ధరించడం విశేషం. అవేంటంటే కాలగరుడన్ కు ఆదిశేషుడు ముంజేయి కంకణంగా, కర్కోటకుడు పూలదండగా, పద్మనాభుడు కుడిచెవి ఆభరణంగా, మహా పద్ముడు ఎడమ చేతి ఆభరణంగా, శంఖపాలుడు తన కిరీటంపై ఆభరణంగా, గుళికుడు కుడి చేయి కంకణంగా, తక్షకుడు వడ్డాణంగా, వాసుకి యజ్ఞోపవీతంగా ధరించి ప్రకాశిస్తుంటాడు. ఇక 9వ సర్పం ఆయన యొక్క కంఠానికి అలంకరణగా చుట్టుకుని అందుకే ఈ కాలగరుడన్ ను దర్శించడం వలన నాగ దోషాలు, సర్ప దోషాలు తొలగుతాయని విశ్వాసం.

మీ బెస్ట్ ఫ్రెండ్‌తో "బ్రేకప్" అయ్యిందా? - ఇలా చేస్తే ఆ పెయిన్ నుంచి బయటపడొచ్చు!



బ్రేకప్" ఈ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది లవర్స్. కానీ చిన్నప్పటి నుంచి మనతోటి ఉండి, మనకు వెన్నుముకగా నిలిచిన ప్రాణ స్నేహితుడితో విడిపోవడం కూడా బ్రేకప్పే. పరిస్థితులు, అనుమానాలు, అపార్థాలు ఇలా కారణాలు ఏవైనా స్నేహితుల మధ్య దూరం కలిగించే బాధ వర్ణనాతీతం. లవ్? బ్రేకప్? కంటే ఫ్రెండ్స్? మధ్యలో ఏర్పడే బ్రేకప్? చాలా బాధకలిగిస్తుంది. ప్రేమలో విఫలమైతే ఓదార్చడానికి స్నేహితులు ఉంటారు. మరి ఫ్రెండిషిప్?లోనే బ్రేకప్? ఏర్పడితే దాని నుంచి బయటపడటం అంత సులువు కాదు. అయితే కొన్ని చిట్కాలు ఈ బాధ నుంచి విముక్తి కలిగిస్తాయని చెబుతున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.రియలైజ్ అవ్వాలి: బ్రేకప్ అయ్యిందని బాధపడుతూ కూర్చుంటే సమస్య తీరదంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. స్నేహ బంధం విడిపోవడానికి అసలు కారణమేంటో గుర్తించాలంటున్నారు. ఈ క్రమంలోనే ఇద్దరూ విడిపోవడానికి తప్పు మీదా లేదంటే మీ ఫ్రెండ్‌దా అనే విషయం ముందుగా తెలుసుకోవాలంటున్నారు. ఆ తర్వాత తప్పు మీవైపు ఉంటే క్షమాపణ కోరి, బంధవి కూడా:సెల్ఫ్ లవ్ ఎలాంటి బాధ నుంచైనా బయటపడేయగలదని చెబుతున్నారు నిపుణు లు. అందుకే ఒంటరిగా ఫీలవకుండా మనకంటూ కాస్త సమయం కేటాయించు కోవడం, నచ్చిన పనులపై దృష్టి పెట్టడం చేయమంటున్నారు. దీని వల్ల కొంతవరకు ప్రయోజనం ఉంటుందని వివరిసు_న్నారు.బ్రేకప్ బాధ నుంచి విముక్తి పొందాలంటే వ్యాయామం ధాన్ని తిరిగి నిలబెట్టుకోవడం మంచిదంటున్నారు. అలాకాకుండా తప్పు తన వైపు ఉండి.. మీ నుంచి విడిపోదామనే కోరుకుంటే మాత్రం బతిమాలాల్సిన పని లేదంటున్నారు నిపుణులు. ఈ విషయాన్ని గ్రహించి మనసుకు . ఫలితంగా బాధను దూరం చేసుకుని సంతోషంగా ఉండొచ్చని చెబుతున్నారు.వాటిని డిలీట్ చేయండి: ఎంత మర్చిపోదామనుకున్నా, ఎంత వద్దనుకున్నా వాళ్లతో గడిపిన జ్ఞాపకాలన్నీ గుర్తుకు రావడం సహజం. ఇలాంటప్పుడు చాలా మంది ఆ జ్ఞాపకాల తాలూకు ఫొటోలు, వీడియోలు చూస్తుంటారు. అయితే దీనివల్ల బాధ రెట్టింపవడం తప్ప మరే ప్రయోజనం లేదంటున్నారు నిపుణులు. అందుకే వాటిని ఇంకా అట్టే పెట్టుకోకుండా డిలీట్? చేయడం వల్ల కొంతవరకు ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు. అలాగే మనసుకు బాధ కలిగినప్పుడు ఒంటరిగా ఉండకుండా మీ ఇంట్లో వాళ్లతో బాధను పంచుకోవడం, వాళ్లతో కాస్త సమయం గడపడం వంటివి చేస్తే కుంగిపోకుండా జాగ్రత్తపడచ్చని.. తద్వారా ఆ బాధను త్వరగా మర్చిపోయే అవకాశాలూ ఎక్కువుంటాయని చెబుతున్నారు.ఇవి కూడా:సెల్ఫ్ లవ్ ఎలాంటి బాధ నుంచైనా బయటపడేయగలదని చెబుతున్నారు నిపుణులు. అందుకే ఒంటరిగా ఫీలవకుండా మనకంటూ కాస్త సమయం కేటాయించు కోవడం, నచ్చిన పనులపై దృష్టి పెట్టడం చేయమంటున్నారు. దీని వల్ల కొంతవరకు ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.బ్రేకప్ బాధ నుంచి విముక్తి పొందాలంటే వ్యాయామం చక్కటి ఔషధం అంటున్నారు నిపుణులు. ఎందుకంటే దీని వల్ల శరీరంలో ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదలై మానసిక ప్రశాంతతను అందిస్తాయని చెబుతున్నారు.

ఫ్రెండ్‌షిప్‌లో ఒక్కసారి విడిపోయినంత నుకోవడం పొరపాటు అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో గత స్నేహంలో మీ తప్పులేవైనా ఉంటే సరిదిద్దుకొని, మరోసారి అవి రిపీట్? కాకుండా చూసుకోవడం మంచిదంటున్నారు. అలాగే పూర్వపు చేదు అనుభవాల గురించి మీ కొత్త స్నేహితులతో చెప్పడమూ తప్పు కాదని వివరిస్తున్నారు. నిజానికి ఈ పారదర్శకత ఇద్దరి మధ్య స్నేహాన్ని మరింత దగ్గర చేస్తుందని, మీ గురించి వారికి చెప్పకనే చెబుతుందంటున్నారు. చివరగా ఇన్ని చేసినా ఫ్రెండ్‌కి దూరమైన బాధ నుంచి బయటపడలేకపోతున్నా, గత జ్ఞాపకాలు గుర్తొచ్చి మళ్లీ ఒత్తిడిలోకి కూరుకుపోతున్నా, మానసిక నిపుణుల సహాయం తీసుకోవడం అవసరం అని సూచిస్తున్నారు.

పిక్సెల్ డ్రాప్ రోల్‌అవుట్: ఇప్పుడు పిక్సెల్ 10 పరికరాలలోనూ జెమిని ఇంటెలిజెన్స్!

టెక్ దిగ్గజం గూగుల్ తన పిక్సెల్ (ూఅఇవశ్రీ) వినియోగదారుల కోసం నవంబర్ 2026 'పిక్సెల్ డ్రాప్' (ూఅఇవశ్రీ ణతీశీజూ) ఫీచర్ అప్‌డేట్‌ను రోల్ అవుట్ చేయడం ప్రారంభించింది. ఈ తాజా అప్‌డేట్ ద్వారా అర్హత కలిగిన పిక్సెల్ స్మార్ట్‌ఫోన్‌లు, స్మార్ట్‌వాచ్‌లకు పలు సరికొత్త ఫీచర్లు అందుబాటులోకి రానున్నాయి.

ముఖ్యంగా ఇంతకుముందు పిక్సెల్ 11 సిరీస్‌కే పరిమితమైన గూగుల్ అధునాతన 'జెమిని ఇంటెలిజెన్స్' ఇప్పుడు ఈ అప్‌డేట్ ద్వారా పిక్సెల్ 10 పరికరాలలో అందుబాటులోకి వచ్చింది. దీనితో పాటు కాల్ స్క్రీన్ (ఙుశ్రీశ్రీ ూఎతీవవఅ), అలాగే వాయిస్ టైపింగ్ ఫీచర్లను కూడా సంస్థ మరింత మెరుగుపరిచింది. ప్రస్తుతం ఈ సదుపాయం అమెరికా (ఖూ)లోని కొన్ని పిక్సెల్ 11 సిరీస్ డివైజ్‌లలో అందుబాటులో ఉంది. త్వరలోనే దీన్ని పిక్సెల్ వాచ్ 4, పిక్సెల్ వాచ్ 5 మోడళ్లకు కూడా తీసుకురానున్నారు.మరోవైపు, ఈ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌తో పాటు గూగుల్ తన వినియోగదారులకు మరో కీలక ప్రకటన చేసింది. సంస్థ రూపొందించిన మొట్టమొదటి ఐటమ్ ట్రాకర్ 'పిక్సెల్ ట్యాగ్' ఇప్పుడు కొనుగోలుకు అందుబాటులో ఉన్నట్లు అధికారికంగా ధృవీకరించింది. పోగొట్టుకున్న వస్తువులను సులభంగా గుర్తించేందుకు ఈ ట్యాగ్ ఉపయోగపడనుంది.గూగుల్ నవంబర్ 2026 పిక్సెల్ డ్రాప్ కొత్త ఫీచర్ల వివరాలు: గూగుల్ ఈ అప్?డేట్ వివరాలను ఒక బ్లాగ్ పోస్ట్‌లో పంచుకుంది. ఈ అప్‌డేట్‌లఅదనంగా, ఈ అప్‌డేట్ ద్వారా పిక్సెల్ పరికరాలు జరుగుతున్న సంభాషణలు, వినియోగదారుల యాక్టివిటీల ఆధారంగా ముందస్తు సూచనలు ఇవ్వగలవు. ఉదాహరణకు- గమ్యానికి చేరుకునే అంచనా సమయం చెప్పడం, ఆలస్యం అవుతున్నట్లు అనిపిస్తే తగిన డిన్నర్ ప్రదేశాన్ని సూచించడం వంటివి.నవంబర్ 2026 పిక్సెల్ డ్రాప్‌లో కొత్త 'ఏఐ ఆధారిత సంభాషణ సారాంశాల' ఫీచర్‌ను కూడా తీసుకొస్తోంది. ఇది మన సుదీర్ఘమైన చాట్‌ల సారాంశాన్ని క్లుప్తంగా అందిస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ హిందీతో పాటు జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్, ఇటాలియన్, ట్రెడిషనల్ చైనీస్ భాషల్లో అందుబాటులో ఉంది. రాబోయే అప్‌డేట్‌లో కొన్ని పిక్సెల్ వాచ్ మోడళ్లకు కూడా ఈ సదుపాయాన్ని విస్తరించనున్నారు.ోని అత్యంత విశేషం ఏంటంటే, పిక్సెల్ 10 సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లలో 'జెమిని ఇంటెలిజెన్స్'ను చేర్చడం. ఇది వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగా వ్యక్తిగతీకరించిన సూచనలను అందిస్తుంది. అలాగే, ఇందులోని 'రాంబ్లర్' (ూఎఎశ్రీవతీ) ఫీచర్‌ను మరింత మెరుగుపరిచారు. మనం మాట్లాడేటప్పుడు వచ్చే "ఉమ్" (బఎ) వంటి అనవసరపు ఊతపదాలను ఇది ఆటోమేటిక్‌గా తొలగించి, మన ఆలోచనలను స్పష్టమైన టెక్స్ట్‌గా మారుస్తుంది.దీనితో పాటు కిరాణా సామాను ఆర్డర్ చేయడం, రైడ్ బుక్ చేయడం వంటి అనేక దశలతో కూడిన పనులను కూడా జెమిని స్వయంగా నిర్వహించగలదు. ప్రస్తుతం ఈ ఫీచర్ భారత్?, జపాన్, యూకే దేశాల్లో అందుబాటులోకి వచ్చింది. అదనంగా, ఈ అప్‌డేట్ ద్వారా పిక్సెల్ పరికరాలు జరుగుతున్న సంభాషణలు, వినియోగదారుల యాక్టివిటీల ఆధారంగా ముందస్తు సూచనలు ఇవ్వగలవు. ఉదాహరణకు- గమ్యానికి చేరుకునే అంచనా సమయం చెప్పడం, ఆలస్యం అవుతున్నట్లు అనిపిస్తే తగిన డిన్నర్ ప్రదేశాన్ని సూచించడం వంటివి.నవంబర్ 2026 పిక్సెల్ డ్రాప్‌లో కొత్త 'ఏఐ ఆధారిత సంభాషణ సారాంశాల' ఫీచర్‌ను కూడా తీసుకొస్తోంది. ఇది మన సుదీర్ఘమైన చాట్‌ల సారాంశాన్ని క్లుప్తంగా అందిస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ హిందీతో పాటు జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్, ఇటాలియన్, ట్రెడిషనల్ చైనీస్ భాషల్లో అందుబాటులో ఉంది. రాబోయే అప్‌డేట్‌లో కొన్ని పిక్సెల్ వాచ్ మోడళ్లకు కూడా ఈ సదుపాయాన్ని విస్తరించనున్నారు.



కాశీలో స్నానం, కొల్హాపూర్‌లో భిక్ష, మాహుర్‌లో నిద్ర- దత్తాత్రేయ స్వామి కొలువైన మాహుర్ క్షేత్ర విశేషాలివే!

త్రిమూర్తుల స్వరూపం దత్తాత్రేయుడు. అత్రి అనసూయల వరపుత్రుడైన దత్తాత్రేయ స్వామి అవధూతగా, ఆధ్యాత్మిక గురువుగా ప్రసిద్ధి చెందాడు. దత్త సంప్రదాయంలో ఆయన ఎనలేని లీలలు చూపారు. దేశవ్యాప్తంగా అనేక చోట్ల దత్తాత్రేయ స్వామి ఆలయాలు ఉన్నాయి. ముఖ్యంగా గురువును ఆరాధిస్తూ, గురు సంప్రదాయాన్ని అనుసరించే కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో దత్తాత్రేయ స్వామి ఆలయాలు అధికంగా కనిపిస్తాయి. అలాంటి ఓ ఆలయ విశేషాలు తెలుసుకుందాం.

శ్రీ గురు దత్తాత్రేయ స్వామి ఆలయం - మాహుర్

మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలోని మాహుర్ పట్టణం గురించిన ప్రస్తావన శ్రీ దత్తాత్రేయుల వారి గురు చరిత్రలో ఉంది. ప్రధానంగా దత్త పారాయణ చేసే భక్తులకు ఈ క్షేత్ర మహిమ సుపరిచితమే! ఈ సందర్భంగా దత్త భక్తులతో పాటు ఈ మహిమాన్విత క్షేత్ర విశేషాలు మనం కూడా తెలుసుకుందాం.

దత్తావతారంత్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు స్వరూపంగా అవతరించిన దత్తాత్రేయ స్వామి మాహుర్ లో నిద్రించేవారని ప్రసిద్ధి. దత్తాత్రేయ అనే మాటకు అత్రి అనసూయల వరపుత్రుడు అని ఒక అర్థం అయితే, సాక్షాత్తు త్రిమూర్తులు అత్రి అనసూయలకు దత్తతగా వెళ్లడం వలన దత్తాత్రేయుడు అని పేరు వచ్చిందని మరో అర్థం.

త్రిమూర్తులను పూజించిన ఫలం

పురాణాల ప్రకారం అనసూయ దేవి పాతివ్రత్యాన్ని మెచ్చిన త్రిమూర్తులు వారికి దుర్వాసుడు, చంద్రుడు, దత్తాత్రేయుడు అనే ముగ్గురులు పుత్రులుగా జన్మిస్తారు. కొంతకాలం ముగ్గురు అత్రి దంపతుల వద్ద పెరిగిన తర్వాత రుద్రాంశ అయిన దుర్వాసుడు, బ్రహ్మ దేవుని అంశ అయిన చంద్రుడు తమ అంశలను విష్ణు స్వరూపమైన దత్తునిలో ఐక్యం చేసి దుర్వాసుడు తపస్సుకు, చంద్రుడు తన స్థానానికి వెళ్లిపోతారు. ఆ విధంగా త్రిమూర్తుల అంశ అయిన దత్తుని పూజించడం వలన త్రిమూర్తులను పూజించిన ఫలం దక్కుతుందని విశ్వాసం. ఇంతకూ ఈ క్షేత్రం ఎక్కడుంది? ఆ వివరాలేంటో చూద్దాం.

దత్తాత్రేయ స్వామి ఆలయం - మాహుర్
శ్రీ గురు దత్తాత్రేయ స్వామి ఉదయం కాశీలోని గంగానదిలో స్నానం చేసి, కొల్హాపూర్?లో భిక్ష స్వీకరించి, మాహుర్?లో నిద్రించేవాడంట! అందుకు చిహ్నంగా ఇక్కడ దత్తాత్రేయ స్వామి ఆలయం వెలసి ఉంది.



ఆలయ విశేషాలు

మాహుర్ మాతృ పట్టణం, మయూర క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. మాహుర్ పర్వత శ్రేణుల్లో మూడు కొండలపై మూడు ఆలయాలున్నాయి. ఒక కొండ మీద పరశురాముని తల్లి రేణుకాదేవి ఆలయం ఉండగా, రెండో కొండపై అత్రి మహర్షి, అనసూయ దేవిల ఆలయం, మూడో కొండపై దత్తాత్రేయ స్వామి ఆలయాలు వెలసి ఉన్నాయి. దత్తాత్రేయ స్వామి ఆలయం వరకు వాహనాలలో వెళ్లొచ్చు కానీ, మిగిలిన రెండు ఆలయాలు చేరుకోవాలంటే కొండ ఎక్కాల్సిందేపూజోత్సవాలమాహుర్ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రతి రోజు నిత్యపూజలు గురు సంప్రదాయాన్ని అనుసరించి జరుగుతాయి. ప్రతి గురువారం ప్రత్యేక పూజలు, అన్నదానం జరుగుతుంది. ఇక మార్గశిర మాసంలో వచ్చే దత్త జయంతి రోజు, ఆషాఢ మాసంలో వచ్చే గురుపూర్ణిమ రోజు ఈ ఆలయం భక్తజనసంద్రంగా మారుతుంది. ముఖ్యంగా దత్త పూర్ణిమ నాడు విశేషమైన పూజలు, దత్తహోమం జరుగుతాయి. ఈ సందర్భంగా మహాప్రసాదం పంచుతారు. దత్త పూర్ణిమను పురస్కరించుకుని మహారాష్ట్ర రాష్ట్రం నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రా నుంచి కూడా భక్తులు విశేషంగా తరలి వస్తారు.

ఎలా చేరుకోవాలి?

మహారాష్ట్ర ప్రభుత్వం నాందేడ్, కిన్వట్, యావత్మల్ నుంచి మాహుర్ కు ప్రత్యేక బస్సులు నడుపుతుంది. మాహుర్ నుంచి 7 కిలోమీటర్ల దూరంలో దత్తాత్రేయ స్వామి ఆలయం ఉంది.ఇతర దర్శనీయ స్థలాలమాహుర్ పట్టణానికి 19 కిలోమీటర్ల దూరంలో శక్తిపీఠమైన ఏకవీరా దేవి ఆలయం వెలసి ఉంది. ఇక మాహుర్ లో రేణుకాదేవి ఆలయం, అత్రి మహర్షి, అనసూయ దేవిల ఆలయం, పరశురామ ఆలయం, మాహుర్ కోట, మాహుర్ తీర్థం దర్శనీయ స్థలాలు.

జాతకరీత్యా గురుగ్రహం బలహీనంగా ఉన్నవారు గురు దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని దర్శించడం వలన గురుగ్రహ అనుగ్రహం పెరుగుతుందని, సకల శుభాలు సిద్ధిస్తాయని విశ్వాసం.మనం కూడా శ్రీ గురు దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని సందర్శించి గురువు అనుగ్రహాన్ని పొందుదాం.ఓం శ్రీ గురు దత్తాత్రేయ స్వామినే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

‘ఆ సర్టిఫికెట్ చూపించకపోతే శబరిమలలో ట్రాన్స్‌జెండర్లకు నో ఎంట్రీ’

శబరిమల: శబరిమల అయ్యప్ప ఆలయంలో ప్రవేశానికి అనుమతి కోరిన ట్రాన్స్‌జెండర్ పిటిషన్‌ను కేరళం ప్రభుత్వం వ్యతిరేకించింది. పిటిషనర్ లింగాన్ని స్పష్టంగా నిర్ధరించే వైద్య లేదా అధికారిక ధ్రువీకరణ పత్రం సమర్పించకపోతే ఆలయ ప్రవేశానికి అనుమతించలేమని స్పష్టం చేసింది. ఈ విషయంలో ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) తీసుకున్న వైఖరికి మద్దతు తెలిపింది. ఆలయ ప్రవేశానికి సంబంధించిన అంశాలపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగు తున్నందున, ప్రస్తుతం తాము ఎలాంటి నిర్ణయం తీసుకోలేమని హైకోర్టుకు వెల్లడించింది.తమిళనాడుకు చెందిన సత్యశ్రీ షర్మిళ రహమతాలి దాఖలు చేసిన పిటిషన్‌కు సమాధానంగా కేరళం ప్రభుత్వం అఫిడవిట్ సమర్పించింది. నిర్దిత ఆచారాలు, క్రతువులు పూర్తిచేసిన ట్రాన్స్‌జెండర్ వర్గానికి చెందిన వ్యక్తులకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం కల్పించాలని పిటిషనర్ కోరారు. తనను తాను ట్రాన్స్‌జెండర్ మహిళగా గుర్తించుకునే ఆమె, అయ్యప్ప స్వామికి



భక్తురాలినని పేర్కొన్నారు. గతంలో జనవరి 3, ఏప్రిల్ 15 తేదీల్లో శబరిమల ఆలయాన్ని సందర్శించి దర్శనం చేసుకున్నట్లు పిటిషన్‌లో తెలిపారు.లింగ నిర్ధారణ పత్రం తప్పనిసరిఈ పిటిషన్‌పై స్పందించిన ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు, పిటిషనర్ లింగాన్ని నిర్ధరించే అధికారం తమకు లేదని కోర్టుకు తెలిపింది. ఒక వ్యక్తి ట్రాన్స్‌జెండరా? మహిళా? అనే విషయాన్ని తాము నిర్ణయించలేమని స్పష్టం చేసింది. ఇందుకోసం వారి శారీరక లేదా జీవసంబంధిత లక్షణాలను పరిశీలించే అధికారం కూడా తమకు లేదని పేర్కొంది. చట్టబద్ధమైన వైద్య సంస్థ జారీ చేసిన నిర్ణయాత్మక వైద్య పరీక్ష నివేదిక లేదా అధికారిక ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని బోర్డు వెల్లడించింది. అలాంటి పత్రాలు లేకుండా పిటిషనర్‌కు దర్శనానికి అనుమతి ఇచ్చే పరిస్థితి లేదని స్పష్టం చేసింది. అధికారిక ధ్రువీకరణ లేకుండా ఆలయంలోకి అనుమతిస్తే, అది అక్కడి సంప్రదాయాలు, ఆచారాలకు విరుద్ధంగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం కూడా బోర్డు వైఖరినే సమర్థించింది. హైకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో, ప్రస్తుత పరిస్థితుల్లో బోర్డు నిర్ణయానికి భిన్నంగా తాము ఎలాంటి వైఖరిని తీసుకోవడం లేదని పేర్కొంది. ఆగస్టు 20న మరోసారి యాత్రకు వెళ్లిన సమయంలో పోలీసులు అడ్డుకున్నారు. పంబా గణపతి ఆలయం సమీపంలో సాధారణ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు ఆమెను నిలిపివేశారు. శబరిమల ఆలయ ప్రవేశానికి సంబంధించి పాటించాల్సిన నిబంధనలు, ఆచారాల గురించి వివరించారు. ఆ తర్వాత ఆగస్టు 26న తిరువోణం పర్వదినం సందర్భంగా అయ్యప్ప దర్శనానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ పిటిషనర్ సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు.

సోనియాగాంధీ ఆత్మకథపై పీవీ కుమార్తె వాణీదేవి తీవ్ర విమర్శలు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆత్మకథ ‘బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్’ విడుదలైన నేపథ్యంలో... మాజీ ప్రధాని దివంగత పి.వి. నరసింహారావు కుటుంబ సభ్యుల నుంచి తీవ్ర స్పందన వ్యక్తమైంది. పీవీపై సోనియాకు గౌరవమే ఉంటే ఆయన అంత్యక్రియలను దేశ రాజధాని ఢిల్లీలో ఎందుకు నిర్వహించలేదని పీవీ కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి సూటిగా ప్రశ్నించారు.”సోనియాగాంధీ ఆత్మకథ ‘బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్’ నేను ఇంకా చదవలేదు. కానీ తనకు పీవీతో ఎలాంటి విభేదాలు లేవని, ఆయనంటే ఎంతో గౌరవమని, తన అత్త, మాజీ ప్రధాని ఇందిర, భర్త రాజీవ్‌గాంధీకి అత్యంత ఆప్తుడని సోనియా ఆ పుస్తకంలో నిక్షిప్తం చేసినట్టు మీడియా ద్వారా విన్నాను. కానీ పార్టీకి, గాంధీ కుటుంబానికి సేవచేసిన, దేశ ప్రధానిగా పనిచేసిన పీవీ అంత్యక్రియలను ఢిల్లీలో జరపలేదెందుకు? స్వతంత్ర భారత చరిత్రలో ఏ ప్రధానికీ ఇలా జరగలేదు. దీనిని గౌరవంగా భావించాలా? అవమానమని అనుకోవాలా?” అంటూ ఆమె నిలదీశారు. మరోవైపు పీవీ మనవడు, బీజేపీ అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ సైతం సోనియా



పుస్తకంపై తీవ్రంగా స్పందించారు. ఈ ఆత్మకథ అసత్యాల పుట్ట అని, చారిత్రక తప్పిదాలతో కూడి ఉందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి, దేశానికి పీవీ నరసింహారావు అందించిన సేవలను పుస్తకంలో ఉద్దేశపూర్వకంగానే దాటవేశారని ఆరోపించారు. తమ కుటుంబ సభ్యులను మాత్రమే పైకి తెస్తూ, పార్టీలోని ఇతర ముఖ్య నేతలను కించపరచడం గాంధీ కుటుంబానికి అలవాటేనని ఆయన పేర్కొన్నారు. తాజా పరిణామాలతో పీవీ పట్ల కాంగ్రెస్ వైఖరిపై రాజకీయ వర్గాల్లో మరోసారి చర్చ మొదలైంది.

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు.. సోనియా గాంధీపై అన్నా హజారే ఆగ్రహం..

మహారాష్ట్ర:



2011-12లో దేశవ్యాప్తంగా సంచలన ం సృష్టించిన అవినీతి వ్యతిరేక ఉద్యమంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలను సామాజిక కార్యకర్త అన్నా హజారే తీవ్రంగా ఖండించారు. హజారే ఉద్యమానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ రహస్యంగా మద్దతు ఇచ్చాయని సోనియా గాంధీ తన ఆత్మకథలో పేర్కొన్నారు. ఈ విషయంపై స్పందించిన హజారే.. ఆ రెండు సంస్థలతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తనకు రాజకీయ పార్టీల కంటే దేశం, సమాజ ప్రయోజనాలే ముఖ్యమని తెలిపారు సోనియా గాంధీ రాసిన ‘బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్’ పుస్తకంలో తన ఉద్యమం గురించి చేసిన ప్రస్తావనపై అన్నా హజారే బుధవారం (నవంబర్ 11) మహారాష్ట్రలోని రాలేగావ్ సిద్ధిలో స్పందించారు. తనకు బీజేపీతో కానీ, ఆర్ఎస్ఎస్‌తో కానీ ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆ సంస్థల కార్యక్రమాల్లో కూడా తాను పాల్గొనలేదని చెప్పారు. తాను చేసే ప్రతి పని సమాజం, దేశ ప్రయోజనాల కోసమేనని, ఏ రాజకీయ పార్టీతోనూ తనకు సంబంధం లేదని పేర్కొన్నారు. తన ఉద్యమం కారణంగానే 2014లో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోయిందని చెప్పడానికి ఆధారం ఏమిటని సోనియా గాంధీని ప్రశ్నించారు

బీజేపీ 3.0 అడ్డుకోవడమే టార్గెట్ కొత్త కూటమి ఏర్పాటు చేసిన ఒవైసీ, ఆజాద్?

ఉత్తర్‌ప్రదేశ్: 2027 ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీకి వ్యతిరేకంగా కొత్త కూటమి ఏర్పాటైంది. ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ఆజాద్ సమాజ్ పార్టీ– కాన్షీరామ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆజాద్ కలిసి ‘సామాజిక పరివర్తన మోర్చా’ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కూటమి తరపున యూపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చంద్రశేఖర్ ఆజాద్‌ను ఒవైసీ ప్రకటించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ మూడోసారి అధికారంలోకి రాకుండా ఈ కూటమి అడ్డుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 26న ఒక భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించిన ఆయన, ఉత్తర్‌ప్రదేశ్ ప్రజలు భారీ సంఖ్యలో ఇందులో పాల్గొనాలని కోరారు. ఈ మేరకు లఖ్‌నవూలో ఏర్పాటు చేసిన సంయుక్త విలేకరుల సమావేశంలో వెల్లడించారు. “చంద్రశేఖర్ ఆజాద్ కొన్ని ముఖ్యమైన అంశాలను లేవనెత్తారు. వాటితో మేము పూర్తిగా



ఏకీభవిస్తున్నాం. ఆయన ఇప్పుడే ప్రకటించినట్లుగా ఆయన పార్టీ -ూర్తా మా పార్టీ కలిసి ‘సామాజిక పరివర్తన మోర్చా’ ను ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో మేము కూడా భాగస్వాములుగా ఉంటాం. ఉత్తర్ ప్రదేశ్‌లో బీజేపీ మూడోసారి వరుసగా అధికారంలోకి రాకుండా అడ్డుకోవడానికి, ఇది ఒక బలమైన ప్రత్యామ్నాయంగా మారుతుందని నమ్ముతున్నా ను. మా వర్గాలకు చెందిన ప్రజలను, వెనుకబడిన, అణగారిన వర్గాలను కులంతో సంబంధం లేకుండా కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు. బీజేపీని అడ్డుకోవడంతో పాటు ఉత్తర్ ప్రదేశ్‌లో విద్యా వ్యవస్థ పరిస్థితి, యువతలో నిరుద్యోగ సమస్య, రైతుల సమస్యలపై మా పోరాటం కేంద్రీకృతమై ఉంటుంది. ‘సామాజిక పరివర్తన మోర్చా’ విజయవంతం కావడానికి మా పార్టీ అన్ని విధాలా కృషి చేస్తుంది. ఉత్తర్? ప్రదేశ్‌లో ఈ కూటమి తరపున ముఖ్యమంత్రి అభ్యర్థిగా చంద్రశేఖర్ ఆజాద్ ఉంటారని ప్రకటిస్తున్నాం. ఈ కూటమిని విజయవంతం చేసేందుకు మేమంతా కలిసి కృషి చేస్తాం. ఈ విజయం చివరికి ఉత్తర్ప్రదేశ్ ప్రజలకే దక్కుతుంది. చంద్రశేఖర్ ఆజాద్ ముఖ్యమంత్రి అయినప్పుడు మేము ఆశించిన మార్పు నిజంగా సాకారమవుతుంది.”ఇది మూడో కూటమి కాదు : చంద్రశేఖర్ ఆజాద్‌యూపీలో బీజేపీ మళ్లీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలనుకుంటే, సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌తో సహా మరే ఇతర పార్టీ అయినా తమ కూటమికి మద్దతుగా ఎన్నికల్లో పోటీ చేయవచ్చని చంద్రశేఖర్ ఆజాద్? అన్నారు. ఈ కూటమిని ‘మూడో కూటమి’ (థర్డ్ ఫ్రంట్) అని పిలవడాన్ని తప్పుపట్టిన ఆజాద్, ఇది సమాజంలోని అణగారిన, పీడిత, అట్టడుగు వర్గాలకు ఒక బలమైన రాజకీయ వేదికగా మారుతుందని పేర్కొన్నారు. సీట్ల పంపకానికి సంబంధించి భాగస్వామ్య పక్షాల మధ్య ఎలాంటి విభేదాలు లేవని, యూపీలోని మొత్తం 403 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తాము కలిసే పోటీ చేస్తామని వెల్లడించారు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అట్టడుగు వర్గాల పరిస్థితులను మెరుగుపరచడంలో విఫలమయ్యాయని ఆరోపించారు.అండగా మారుతుంది. దీని లోతును అర్థం చేసుకుంటే ఇదే ‘మొదటి కూటమి’ అని మీకు అర్థమవుతుంది” అని ఆజాద్? చెప్పారు.

‘ఇది కేవలం ఓట్ల చోరీ కాదు పౌరుల హక్కుల చోరీ’ సంక్షేమ పథకాలకు ఓటర్ ఐడీ లింక్‌పై రాహుల్ ఫైర్

న్యూఢిల్లీ: ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆధార్ కార్డుకు బదులుగా ఓటర్ ఐడీ కార్డుతో ముడిపెట్టాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పు బట్టారు. దీని వెనుక పౌరుల ఓటు హక్కును, ప్రాథమిక హక్కులను కాలరాసి శాశ్వతంగా అధికారాన్ని అంటిపె ట్టుకుని ఉండే లోతైన కుట్ర దాగి ఉందని ఆరో పించారు. బీజేపీకే మెజారిటీ వచ్చేలా ఓటర్ల జాబితాను తయారు చేస్తున్నారని, ఇప్పుడు అదే జాబితా ఆధారంగా ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వాలా వద్దా అనేది నిర్ణయించబోతున్నారని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు అనేది పౌరుల హక్కు అని, పేదవాడి పెన్షన్‌ను ఓటర్ కార్డుకు బానిసగా మార్చలేరని ఆయన తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ఈ హక్కుల చోరీని తాము ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వబో మని తేల్చి చెప్పారు. గల్లీకో సంస్థ ఐదు నిమిషాల్లోనే ఆధార్ కార్డులు తయారు చేసి ఇస్తోందని, అందుకే ఆధార్ బదులు బయోమె ట్రిక్, ఓటర్



ఐడీ ఆధారంగా సంక్షేమ పథకా లను అమలు చేస్తామని కేంద్రమంత్రి లలన్‌సి ంగ్ మాట్లాడిన వీడియోను రాహుల్ గాంధీ పంచుకున్నారు. ‘ముసుగులో లక్షలాది మంది పేర్లను ఓటర్ల జాబితాల నుంచి తొలగిస్తున్నారు. దీన్ని ఆపక పోతే, ఇంకా ఎంతమంది పేర్లను తొలగిస్తారో తలియదు. బీజేపీని గద్దె దించాలని నిర్ణయించుకున్న వారి పేర్లను ప్రత్యేకంగా ఎంపిక చేసి తొలగిస్తారు. పేరు తొలగిస్తే ఓటు పోయినట్టే, ఓటు పోతే హక్కుల పోయినట్టే. ఫలితంగా ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకునే వ్యవస్థ పోయి, ప్రభుత్వమే తనకు నచ్చిన ప్రజలను ఎన్నుకునే పరిస్థితి వస్తుంది. ఈ రోజు పంచాయతీ రాజ్ పథకాలతో మొదలుపెట్టి, రేపు రేషన్, పెన్షన్లు, ఉపాధి హామీ, ఇళ్లు, స్కాలర్‌షిప్‌లు, రిజర్వేషన్లకు కూడా దీన్ని వర్తింపజే స్తారా? పేదవాడి పెన్షన్ ఓటర్ కార్డుకు బానిస కాకూడదు. ఇదంతా ఎన్నికల్లో గెలవడానికి చేసే రాజకీయాలు కాదు, ఎన్నికలను దొంగిలించడా నికి ఏర్పాటు చేసిన శాశ్వత వ్యవస్థ. ఈ కుట్ర చాలా లోతుగా పాతుకుపోయింది. అసలు ఓటర్ల జాబితాలు నిష్పక్షపాత ఎన్నికల సంఘం చేతిలో ఉండాలి, కానీ ఇప్పుడు అవి ‘మోదీ ప్రభుత్వ ఉద్యోగి అయిన జ్ఞానేశ్ కుమార్’ చేతిలో ఉన్నాయి. ఓట్ల దొంగతనంలో బీజేపీతో కుమ్మక్కైన అతడిని ‘సాక్ష్యాలతో సహా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాం.”– రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతకాలుష్య నివారణకు సంస్కరణలు అవసరంఇదిలా ఉండగా, దేశంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్? ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో కాలుష్యం కోరలు చాస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా కాలుష్యాన్ని నివారించడానికి, దాదాపు ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించిన జాతీయ స్వచ్ఛా వాయు కార్యక్రమానికి తక్షణ సంసనిరసనను తెలియజేసే బాధ్యత ఇప్పుడు ఆయా రాష్ట్రాల ఓటర్లపైనే ఉందని పేర్కొంది. మోదీ ప్రభుత్వ హయాంలో సామాన్యుల జీవితాలు ద్రవ్యోల్బణం, అప్పుల్లో చిక్కుకుపోయాయని కాంగ్రెస్? ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్? ఆరోపించారు. కూరగాయలు, పండ్లు, పప్పులు, వంట నూనె, పాలు, పిండి వంటి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల భారంతో పేద, మధ్యతరగతి ప్రజల నడుము విరిగిపోతోందని అన్నారు.

కర్ణాటకలో ఆర్టీసీ చార్జీల బాదుడు.. నవంబర్ 5 నుంచి కొత్త రేట్లు!



బెంగళూరు : కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ ప్రజలపై మరో బాదుడుకు సిద్ధమైంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఆర్టీసీ బస్సు చార్జీలు ఈనెల 5 నుంచి పెరుగుతాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి బైరతి సురేశ్ ఆదివారం వెల్లడించారు. ఏడాదిలో ప్రభుత్వం ఐదుసార్లు డీజిల్ ధరలను పెంచడంతో నాలుగు కార్పొరేషన్లకు రూ. 2 వేల కోట్ల నష్టం వచ్చిందన్నారు. ఇప్పటికే సంస్థలు రూ. 9,000 కోట్ల నష్టాలలో కూరుకుపోయి ఉన్నాయని చెప్పారు.ఈ పరిస్థితుల్లో టికెట్ చార్జీలు తప్పక పెంచాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన పేర్కొన్నారు. ధరలు పెంచే అధికారాన్ని ముఖ్యమంత్రి రవాణా శాఖకే అప్పగించిన క్రమంలో గత వారం మంత్రివర్గం సమావేశమై బస్ చార్జీల పెంపుపై చర్చించిందని తెలిపారు. అయితే చార్జీలు ఎంత నవంబర్ 4న నిర్ణయం తీసుకుంటామన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం అందజేసే శక్తి కారణంగా, పురుష ప్రయాణికుల శాతం 48 నుంచి 36 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.

ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీ నియామకాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

ఢిల్లీ: ఎన్సీఎల్టీ , ఎన్సీఎల్ఏటీ (పనితీరుపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీలను కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పూర్తిగా హైజాక్ చేసిందంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ట్రైబ్యునళ్ల స్వయంప్రతిప త్తిపై ప్రశ్నలు సంధిస్తూ, కాంట్రాక్టు నియామ కాలతో జ్యుడీషియల్ సభ్యులను ఇబ్బందుల కు గురిచేయడంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కంపెనీల ద్వారా కాంట్రాక్టు నియామకాలను తక్షణమే నిలిపివేయాలని సూచించారు.యూపీఎస్సీ , ఎస్ఎస్సీ ద్వారా పారదర్శకంగా, క్రమబద్ధమైన నియామకాలు చేపట్టాలని సీజేఐ సూచించారు. ట్రైబ్యునళ్ల అధ్యక్షులకే నియామకాల విషయంలో పూర్తి స్వయంప్రతిపత్తి ఉండాలని స్పష్టం చేశారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ట్రైబ్యునళ్లను తన ఆధీనంలో ఉంచుకోవాలని చూడటం శోచనీయమని సీజేఐ ధర్మాసనం మండిపడింది. తాత్కాలిక ఉపశమనంగా ప్రభుత్వ శాఖల నుంచి డిప్యుటేషన్‌పై సిబ్బందిని తీసుకోవాలని సూచించింది. గతంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఒరిజినల్ రికార్డులతో పారిపోయిన ఘటనలనూ ధర్మాసనం గుర్తుచేసింది. మరోవైపు, ఆరేళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రాత్రికి రాత్రే తొలగించవద్దని న్యాయస్థానానికి సీనియర్ అడ్వకేట్ మీనాక్షి అరోరా విజ్ఞప్తి చేశారు.



‘ఆంక్షలు విధించడం వల్ల సమస్య పరిష్కారం కాదు’- వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



దీపావళి వేడుకలతో పాటు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. కేవలం ఆంక్షలు విధించడం వల్లే కాలుష్య సమస్య పరిష్కారం కాదని స్పష్టం చేసింది. పండుగల సమయంలో పాటించే ఆచారాలు, పద్ధతులను కూడా పరిశీలించాలని సూచించింది. దిల్లీ వాయు కాలుష్యంపై సుమోటోగా విచారణ జరుపుతున్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. కాలుష్య సంక్షోభానికి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను నిందించవద్దని హెచ్చరించింది.దిల్లీ–ఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యానికి వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలే ప్రధాన కారణమని సుప్రీంకోర్టు పేర్కొంది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌పై ఆందోళన వ్యక్తం చేసింది. దిల్లీని గాజియాబాద్, గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్ వంటి ప్రాంతాలతో కలిపే రహదారులపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోందని ధర్మాసనం ప్రస్తావించింది. రోడ్లపై తిరుగుతున్న వాహనాల రకాలను పరిశీలిస్తే కాలుష్యానికి ప్రధాన కారణం అర్థమవుతుందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. “మనం మాట్లాడుతూనే ఉంటాం. కొన్నిసార్లు ప్రకటనలు, సూచనలు చేస్తుంటాం. కానీ అసలు విషయం ఏమిటంటే ఏక్యూఐ ఇప్పటికే 400కి చేరువలో ఉంది” అని ఆయన అన్నారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు తక్షణ, మధ్యకాలిక, దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.కాలుష్య నియంత్రణ చర్యల విషయంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రజల ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. రోడ్లపై ఆధారపడి జీవనోపాధి పొందే పేద ప్రజలే కాలుష్య సమస్యతో ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ముఖ్యంగా పండుగల సమయంలోనే అనేకమందికి ఉపాధి లభిస్తుందని గుర్తుచేసింది. అందువల్ల కాలుష్య నియంత్రణ పేరుతో పేదల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా చూడాలని ధర్మాసనం అభిప్రాయపడింది.పంట వ్యర్థాల దహనంపై రైతులకు అవగాహనపంట గడ్డిని కాల్చడం వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని సుప్రీంకోర్టు సూచించింది. పొలాల్లో పంట వ్యర్థాలకు నిప్పు పెట్టడానికి బదులుగా యంత్రాలను ఉపయోగించేలా ప్రోత్సహించాలని పేర్కొంది. పంట వ్యర్థాలను కాల్చడం వెనుక ఉన్న ఆర్థిక అంశాలను రైతులకు వివరించాలని తెలిపింది. ప్రత్యామ్నాయ పద్ధతులు, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తే రైతులు పంట వ్యర్థాలను కాల్చడం మానుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయపడింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com